


epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 183 | 30-09-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



లీగల్ ఓటర్లను తొలగించడం మరో

## ఓట్ చోరీ: రాహుల్ గాంధీ

ఢిల్లీలోని బేలా ఎస్టేట్‌లో ఓటరు జాబితా నుంచి 727 మంది ఓటర్ల పేర్లను తొలగించడంపై ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ఓటర్ల జాబితా నుంచి 727 మంది లీగల్ ఓటర్లను తొలగించడం మరో ఓట్ చోరీ అని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన ఒక వీడియో పోస్టు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషర్ జ్ఞానేశ్ కుమార్ వెళ్లిపోతారని, కానీ.. ఆయన చేత ఓట్లను తొలగింపచేసిన వ్యవస్థ జవాబు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు.



ఉత్తరప్రదేశ్ నుంచి రాజకీయ

## ప్రయాణాన్ని ప్రారంభిస్తా: మాజీ ఐఏఎస్ దివ్యా మిట్టల్

ఉత్తరప్రదేశ్ నుంచి తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తానని మాజీ ఐఏఎస్ అధికారి దివ్యా మిట్టల్ తెలిపారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేరనని, ప్రజలతో కలిసి పనిచేస్తానని ఆమె చెప్పారు. ప్రజల గొంతుకను అవుతానని తెలిపారు. ఈ మేరకు దివ్య ఒక వీడియో విడుదల చేశాం



భారత్ సమస్యను

## అమెరికా అర్థం చేసుకోవాలి: విదేశాంగ మంత్రి..

భారత్–అమెరికా సంబంధాల్లో ఉగ్రవాద అంశం అత్యంత కీలకమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకం స్పష్టం చేశారు. సరిహద్దు ఉగ్రవాదంపై తమ ఆందోళనలను అమెరికా తగినంతగా అర్థం చేసుకోకపోతే.. అది ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు

## చేస్తున్నారు'.. కాంగ్రెస్‌పై ఎంపీ ఈటల ఆగ్రహం



మాత్రమే బీజేపీ పరిమితం అయ్యింది' అని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని చూసి జనం ఛీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. భారత ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో 'సర్' అనేది కొత్తది కాదని తెలిపారు. ఈవీఎంలను తీసుకొచ్చిందే రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. వీవీ ప్యాట్‌లను తీసుకువచ్చింది మోదీ ప్రభుత్వమని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

2




# మోడీ, అమిత్ షా, జ్ఞానేష్ రాజీనామా చేయాలి

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కీలక తీర్మానాలు

**న్యూఢిల్లీ:**

ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం (సెప్టెంబర్ 29) దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) భేటీ అయ్యింది. ఈ సమావేశానికి పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్‌తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర ముఖ్యమంత్రులు, సీడబ్ల్యూసీ మెంబర్స్ హాజరయ్యారు. సర్ విషయంలో ఎన్నికల సంఘంలో అభిప్రాయభేదాలు, సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష తీరు, దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలతో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఐదు కీలక డిమాండ్లతో కూడిన ప్రధాన రాజకీయ తీర్మానాన్ని సీడబ్ల్యూసీ ఆమోదించింది.

**సీడబ్ల్యూసీ తీర్మానాలు ఇవే**

బీజేపీతో కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడుతున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలి. అతడిపై పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయంఈసీని అడ్డు పెట్టుకుని ఎన్నికల వ్యవస్థను నిర్వీర్యం చేస్తోన్న ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలి. సర్ పేరుతో దేశవ్యాప్తంగా అక్రమంగా తొలగించిన 13.30 కోట్ల ఓట్లను తక్షణమే పునరుద్ధరించాలి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణప్రక్రియపై ఈసీలో విభేదాలు.. సర్ పక్రియలో తీవ్ర అక్రమాలు వెలుగుచూసిన ప్రాంతాల్లో తక్షణమే కాలపరిమితితో కూడిన స్వతంత్ర విచారణ జరిపించాలి. ఓటర్ల జాబితాలో చేపట్టే మార్పులు చేర్పును రాజకీయ పార్టీలకు సకాలంలో అందించాలి. ఓటు తొలగించే ముందు ఓటరుకు ముందస్తు సమాచారం ఇచ్చి అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించాలి

**సీడబ్ల్యూసీ భవిష్యత్ కార్యాచరణ:**

ఎన్నికల వ్యవస్థను కాపాడుకునేందుకు కేవలం మాటలకే పరిమితం కాకుండా పార్లమెంటు, కోర్టులలో, ప్రజాక్షేత్రంలో పోరాడాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. అలాగే, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనలు, ఉద్యమాలు చేపట్టాలని డిసైడ్ అయ్యింది.





ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పనులకు ఆర్మీ

## ఇంజినీరింగ్ అధికారుల సేవలు

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ), కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలను తెలంగాణ ప్రభుత్వం వినియోగించుకోనుంది. ఇందుకోసం ఆర్మీలోని ఇంజినీరింగ్ అధికారుల సహాయాన్ని సర్కార్ కోరింది. దీనిపై స్పందించిన ఆర్మీ ప్రధాన కార్యాలయం.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లు రాష్ట్రానికి పంపించింది. డిప్యుటేషన్‌పై ముగ్గురు అధికారులను తీసుకునే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

2

'కొడంగల్ బిడ్డను' అంటూ..

## సొంత నియోజకవర్గంలో ఇళ్ల కూల్చివేతలు

2



నాకు మంత్రి పదవి

## పోవడంపై బాధగా లేదు.. కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

2



తనకు మంత్రి పదవి పోవడం బాధగా లేదని ఎమ్మెల్యే కొండా సురేఖ వ్యాఖ్యానించారు. మంత్రిగా ఉంటే రాష్ట్రస్థాయిలో సేవచేసే అవకాశం తనకు ఉండేదని పేర్కొన్నారు. ఈరోజు(మంగళవారం) వరంగల్ జిల్లాలోని తన క్యాంపు కార్యాలయంలో జవీ=ఖీ చెక్కులను కొండా సురేఖ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

## అట్టికా గోల్డ్‌పై ఈడీ సోదాలు.. భారీగా విదేశీ కరెన్సీ, బంగారం, వెండి సీజ్

**హైదరాబాద్,**

: అట్టికా గోల్డ్‌పై ఈడీ అధికారులు ఈరోజు (మంగళవారం) ఏకకాలంలో పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. 16 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నైలో రైడ్స్ చేశారు. అట్టికా గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు, షేర్ హోల్డర్స్, అనుబంధ సంస్థల్లో ఈ సోదాలు నిర్వహించారు. దొంగతనం చేసిన బంగారాన్ని అట్టికా గోల్డ్ నిర్వాహకులు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈడీ అధికారులు ఫోకస్ పెట్టారు. ఈ తనిఖీల్లో అక్రమ బంగారం ద్వారా భారీగా ఆదాయం వచ్చినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అక్రమ లావాదేవీలపై ఆరా తీశారు. ఈ సోదాల్లో భారీగా విదేశీ కరెన్సీ, బంగారం, వెండి సీజ్ చేశారు. ఆయుబ్ సహా పలువురు వ్యక్తుల నివాసాల్లో ఈ రైడ్స్ చేపట్టారు. తమ విచారణకు సహకరించకుండా కొందరు పరారైనట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఈ సోదాల్లో పలు ఫైళ్లను కూడా స్వాధీనం చేసుకుని ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం



# మోదీ చేతిలో కీలుబొమ్మగా సీఈసీ..

## 'గతంలో రాజీవ్ గాంధీ ఓటు హక్కు కల్పిస్తే..
## మోదీ 'ఓటు రద్దు' కుట్రలతో లాక్కుంటున్నారు
## 'ఓట్ల రద్దు'తో ప్రజాస్వామ్యాన్ని అంతం చేస్తున్నారు..
## ఆ డేటాను తక్షణమే బహిరంగంగా ప్రచురించాలి..
## మల్లికార్జున ఖర్గే ధ్వజం




**ఢిల్లీ,**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. 'గతంలో రాజీవ్ గాంధీ ఓటు హక్కు కల్పిస్తే.. మోదీ 'ఓటు రద్దు' కుట్రలతో లాక్కుంటున్నారని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై నేతలతో ఖర్గే చర్చించారు. ఈసీఐ తీరును తప్పుబడుతూ ఈ సమావేశంలో ఐదు కీలక డిమాండ్లపై తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో మోదీ సర్కార్‌పై ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రజాస్వామ్యాన్ని అంతం చేస్తున్నారు..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కీలుబొమ్మగా ప్రధాన ఎన్నికల కమిషనర్ మారారని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు వీధి పోరాటాల నుంచి పార్లమెంట్ వరకు తాము పోరాడతామని స్పష్టంచేశారు. 12 ఏళ్ల మోదీ పాలనలో దేశ ప్రజాస్వామ్య పునాదులను కుట్రపూరితంగా డొల్లగా మార్చేశారని దుయ్యబట్టారు. సీఈసీ మోదీ చేతిలో కీలుబొమ్మగా మారి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. పదేళ్ల క్రితం 'నోట్ల రద్దు'తో ఆర్థిక వ్యవస్థను, ఇప్పుడు 'ఓట్ల రద్దు'తో ప్రజాస్వామ్యాన్ని అంతం చేస్తున్నారని దుయ్యబట్టారు.

**ఆ డేటాను తక్షణమే బహిరంగంగా ప్రచురించాలి..**

ఫారమ్-6 నియమాలను అక్రమంగా మార్చి 'జెన్ జీ' యువతను ఓటు హక్కుకు దూరం చేస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. ఓటర్ల జాబితాలో చేసే మార్పుల డేటాను తక్షణమే బహిరంగంగా ప్రచురించాలని డిమాండ్ చేశారు. తొలగించిన ఓటర్లకు ముందస్తు సమాచారం ఇచ్చి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని పట్టుబట్టారు. ఎన్నికల నిర్వహణలో తీవ్ర అక్రమాలు వెలుగుచూసిన చోట స్వతంత్ర విచారణ జరిపించాలని మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు.

## లీగల్ ఓటర్లను తొలగించడం మరో ఓట్ చోరీ: రాహుల్ గాంధీ

**ఇంటర్‌నెట్ డెస్క్:**

ఢిల్లీలోని బేలా ఎస్టేట్‌లో ఓటరు జాబితా నుంచి 727 మంది ఓటర్ల పేర్లను తొలగించడంపై ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ఓటర్ల జాబితా నుంచి 727 మంది లీగల్ ఓటర్లను తొలగించడం మరో ఓట్ చోరీ అని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన ఒక వీడియో పోస్టు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషర్ జ్ఞానేశ్ కుమార్ వెళ్లిపోతారని, కానీ.. ఆయన చేత ఓట్లను తొలగింపచేసిన వ్యవస్థ జవాబు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు.'యమునా నది ఒడ్డున బెల్లా ఎస్టేట్‌లో 728 నివసిస్తారు. సర్ ప్రకియ తర్వాత ఓటరు జాబితాలో ఒక్కరి పేరు మాత్రమే ఉంది. అంటే, 727 మంది ఓటర్ల పేర్లను తొలగించారు. ఆ ఓటర్లంతా కొన్ని దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు నిరుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వారు ఓటు వేశారు. 2023లో వారి ఇండ్లను కూల్చివేశారు. అయినా కూడా వారు ఎక్కడికీ వెళ్లకుండా అక్కడే ఉంటున్నారు. వారి ఇండ్లను కూల్చేశారన్న నెపంతో ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను తొలగించామని అధికారులు చెబుతున్నారు. ఇంటికి, ఓటుహక్కుకు సంబంధం ఏంటి? ఇది సర్ కాదు. ఇది ఓట్ల చోరీ' అని రాహుల్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారు.

**ఉన్న ఒక్క అవకాశాన్నీ దొంగిలిస్తున్నారు: రాహుల్**

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు చాలా కీలకమని, సామాన్యుల చేతిలో ఉండేది ఆ ఒక్క ఆయుధమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఇప్పుడు ఆ ఆయుధాన్ని కూడా సర్ పేరుతో దొంగిలిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాగా.. ఓటర్ లిస్ట్ రివిజన్, కొత్త ఓటర్ల చేర్పుపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఓ ఆంగ్ల పత్రికలో కథనం వచ్చినప్పటి నుంచి ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను రాహుల్ లక్ష్యంగా చేసుకని విమర్శలు చేస్తున్నారు.

**ఎన్నికల సంఘం ఏం చెప్పిందంటే..**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే బీఎల్ఓ ఇంటింటి సర్వే చేశారని, ఓటర్ల ఇళ్లను కూల్చివేయడంతో ప్రస్తుతం ఓటర్లు అక్కడ నివసించడం లేదని అధికారులు తెలిపారు. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టం కింద వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించామని చెప్పారు.

## ఉత్తరప్రదేశ్ నుంచి రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తా: మాజీ ఐఏఎస్ దివ్యా మిట్టల్

**ఇంటర్‌నెట్ డెస్క్:**

ఉత్తరప్రదేశ్ నుంచి తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తానని మాజీ ఐఏఎస్ అధికారి దివ్యా మిట్టల్ తెలిపారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేరనని, ప్రజలతో కలిసి పనిచేస్తానని ఆమె చెప్పారు. ప్రజల గొంతుకను అవుతానని తెలిపారు. ఈ మేరకు దివ్య ఒక వీడియో విడుదల చేశారు. ఐఏఎస్ అధికారిగా రాజీనామా చేసిన నెల రోజుల తర్వాత మొదటిసారిగా ఆమె మాట్లాడారు. భవిష్యత్తులో తాను చేయబోయే పనుల గురించి వివరించారు. 2013 బ్యాచ్ యూపీ కేడర్‌కు చెందిన ఆమె.. గత నెల 30న రాజీనామా చేశారు. తర్వాత తాను ఏం చేయబోతున్నారన్న సస్పెన్స్‌కు తెర దించారు.

**యూపీ ప్రజలు నన్ను కూతురిలా చూశారు**

తన ఐఏఎస్ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను ఏం చేస్తానోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూశారని దివ్య అన్నారు. 'తర్వాత మీరేం చేస్తారని ప్రజలు నన్ను అడుగుతూనే ఉన్నారు. ఆ ప్రశ్నలకు జవాబు ఇవ్వడానికి నాకు కొంత టైం పట్టింది. యూపీ నుంచి నా రాజకీయ జీవితం ప్రారంభించాలనుకుంటున్నా. ఎందుకంటే యూపీ నాకు వర్క్‌ప్లేస్ కన్నా ఎక్కువ. ఆ రాష్ట్ర ప్రజలు నన్ను ఒక కూతురిలా, తమ కుటుంబ సభ్యురాలిలా చూశారు. యూపీ చరిత్రను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి నుంచే నా రాజకీయ ప్రయాణం ప్రారంభించాలనుకున్నా' అని దివ్య చెప్పారు.రాజకీయాలంటే అధికారంలోకి వచ్చి పదవులు పొందడం కాదని, ప్రజల సమస్యలను పరిష్కరించడమని దివ్యా మిట్టల్ అన్నారు. చాలా మంది సమస్యలను ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని, ప్రభుత్వాలకు చేరని అలాంటి వారి తరపున తాను గళం ఎత్తుతానని ఆమె పేథ?్కన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని చెప్పారు.

## భారత్ సమస్యను అమెరికా అర్థం చేసుకోవాలి: విదేశాంగ మంత్రి..

**ఇంటర్నెట్ డెస్క్:**

భారత్-అమెరికా సంబంధాల్లో ఉగ్రవాద అంశం అత్యంత కీలకమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ (రా జీుఅంష్ట్రుఅఝుతీ) స్పష్టం చేశారు. సరిహద్దు ఉగ్రవాదంపై తమ ఆందోళనలను అమెరికా తగినంతగా అర్థం చేసుకోకపోతే.. అది ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. సెప్టెంబర్ 29న న్యూయార్క్‌లో ఆసియా సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు అత్యంత ముఖ్యమైన అంశాల్లో ఉగ్రవాద నిర్మూలన ఒకటని, దశాబ్దాలుగా పొరుగు దేశం నుంచి ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నామని జైశంకర్ పేర్కొన్నారు. భారత్ ఎదుర్కొంటున్న ఈ సమస్యను భాగస్వామ్య దేశాలు అర్థం చేసుకోవడం, దాని తీవ్రతను గుర్తించడం అవసరమని చెప్పారు. 'భారత్‌కు ఎంతో ముఖ్యమైన అంశంపై భాగస్వామి దేశం తగినంత అవగాహన లేదా సానుభూతి చూపకపోతే.. అది సంబంధాలపై ప్రభావం చూపుతుంది' అని జైశంకర్ అన్నారు భారత్-అమెరికా మధ్య వాణిజ్యం, రక్షణ, సాంకేతికత, వ్యూహాత్మక సహకారం వంటి అనేక అంశాల్లో సంబంధాలు కొనసాగుతున్నాయి . అదే సమయంలో ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య సహకారం ఉంది. 2026 మేలో జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో చర్చల సందర్భంగా రెండు దేశాలు ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' వైఖరిని కలిగి ఉన్నాయని, సంబంధిత సంస్థల మధ్య సహకారం బలంగా ఉందని పేర్కొన్నారు. అయితే భారత్ ఎదుర్కొంటున్న సరిహద్దు ఉగ్రవాదం విషయంలో అమెరికా నుంచి మరింత అవగాహన అవసరమని జైశంకర్ తాజాగా స్పష్టం చేశారు.



## 'ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారు'.. కాంగ్రెస్‌పై ఎంపీ ఈటల ఆగ్రహం

**న్యూఢిల్లీ,**

'మేమే ఓట్లని ట్యాంపరింగ్ చేస్తే మాకు 400 ఎంపీ సీట్లు వచ్చేవి.. కానీ 240 సీట్లకు మాత్రమే బీజేపీ పరిమితం అయ్యింది' అని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని చూసి జనం ఛీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. భారత ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో 'సర్' అనేది కొత్తది కాదని తెలిపారు. ఈవీఎంలను తీసుకొచ్చిందే రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. వీవీ ప్యాట్‌లను తీసుకువచ్చింది మోదీ ప్రభుత్వమని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

**గెలవలేక సమస్యలు సృష్టిస్తున్నారు: ఎంపీ ధర్మపురి**

కాంగ్రెస్ ముక్త్ భారత్.. రాహుల్ గాంధీతోనే సాధ్యమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు. పౌరసత్వానికి ముందే సోనియా గాంధీకి ఓటు ఎలా వచ్చిందో రాహుల్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసీని వాడుకొని వారికి పదవులు ఇచ్చిందే కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల్లో గెలవలేక లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని, హిందువులను కించపరచడమే లక్ష్యంగా రాహుల్ పని చేస్తున్నారని విమర్శించారు. రాహుల్‌ను ప్రతిపక్ష పదవి నుంచి తొలగించాలని ధర్మపురి అరవింద్ డిమాండ్ చేశారు.

## ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలు

**హైదరాబాద్,**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ), కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలను తెలంగాణ ప్రభుత్వం వినియోగించుకోనుంది. ఇందుకోసం ఆర్మీలోని ఇంజినీరింగ్ అధికారుల సహాయాన్ని సర్కార్ కోరింది. దీనిపై స్పందించిన ఆర్మీ ప్రధాన కార్యాలయం.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లు రాష్ట్రానికి పంపించింది. డిప్యుటేషన్‌పై ముగ్గురు అధికారులను తీసుకునే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పర్యవేక్షణకు ఒక ఆర్మీ అధికారి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు ఇద్దరు ఆర్మీ అధికారులను తీసుకోనున్నారు.ఇటీవల ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయిన విషయం తెలిసిందే. ఎస్ఎల్‌బీసీ సాంకేతిక సవాళ్లపై ఆర్మీ చీఫ్‌తో చర్చించారు. కల్నల్




పరీక్షిత్ మెహ్రా సేవలతో సానుకూల ఫలితాలు వస్తున్నాయని మంత్రి అన్నారు. ఈ సమావేశం అనంతరం ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ స్పందించి.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. మరోవైపు.. 44 కిలో మీటర్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 35 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను 2028 జూన్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాళేశ్వరం మూడు బ్యారేజీల పునరుద్ధరణకు శాస్త్రీయ పరీక్షలు నిర్వహించారు. మట్టి, కాంక్రీట్, పునాదుల పరీక్షలు తుది దశకు చేరాయి. ఐఐటీ బాంబే, ఏఎఫ్ఆర్‌వై ఇండియా ఆధ్వర్యంలో ఫలితాల విశ్లేషణ జరుగుతోంది. భద్రత, నాణ్యత విషయంలో రాజీ ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## 'కొడంగల్ బిడ్డను' అంటూ.. సొంత నియోజకవర్గంలో ఇళ్ల కూల్చివేతలు: హరీశ్ రావు ఫైర్

**కొడంగల్,**

నియోజకవర్గంలోని మద్దూరులో రాత్రికి రాత్రే పేదల ఇళ్లపై బుల్డోజర్లు ప్రయోగించడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రంగా నిలదీశారు. 'కొడంగల్ బిడ్డను' అని చెప్పుకొంటూ సొంత నియోజకవర్గ ప్రజల ఇళ్లనే కూల్చివేయడం ఏంటని ప్రశ్నించారు. కనీస నోటీసులు ఇవ్వకుండా.. న్యాయస్థానాల తీర్పులను సైతం లెక్కచేయకుండా పోలీసులను అడ్డుపెట్టుకుని సాగిస్తున్న ఈ బుల్డోజర్ రాజ్ ప్రజాపాలన అనిపించుకోదని మండిపడ్డారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేదలను అర్ధరాత్రి రోడ్డున పడేయడం అత్యంత కర్కశమని ధ్వజమెత్తారు.అధికారం ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం బాధితులకు తక్షణమే బాధ్యత వహించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గొప్పగా చెప్పుకునే యూపీఏ హయాంలోని భూసేకరణ చట్టం--2013 ప్రకారం ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి న్యాయమైన పరిహారం, మెరుగైన పునరావాసం కల్పించాలని స్పష్టం చేశారు. పేదల బతుకులను ఛిన్నాభిన్నం చేస్తున్న ఈ అప్రజాస్వామిక చర్యలను బీఆర్ఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధితులకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నాకు మంత్రి పదవి పోవడంపై బాధగా లేదు.. కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

**వరంగల్ జిల్లా,**

తనకు మంత్రి పదవి పోవడం బాధగా లేదని ఎమ్మెల్యే కొండా సురేఖ వ్యాఖ్యానించారు. మంత్రిగా ఉంటే రాష్ట్రస్థాయిలో సేవచేసే అవకాశం తనకు ఉండేదని పేర్కొన్నారు. ఈరోజు(మంగళవారం) వరంగల్ జిల్లాలోని తన క్యాంపు కార్యాలయంలో జవీ=ఖీ చెక్కులను



కొండా సురేఖ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

**మా అనుచరులపై ఈగవాలిన ఊరుకోం..**

ఇప్పుడు వరంగల్ నియోజకవర్గంపై దృష్టి సారించి అభివృద్ధి చేసే అవకాశం తనకు వచ్చిందని కొండా సురేఖ వెల్లడించారు. ఇకపై నియోజకవర్గంలో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. వచ్చే వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను గెలవడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తమ అనుచరులపై ఈగవాలిన ఊరుకోబోమని హెచ్చరించారు. మొన్న ఎంజీఎం దగ్గర బీఆర్ఎస్ నేతలు అత్యుత్సాహం ప్రదర్శించారని ధ్వజమెత్తారు.

**వరంగల్ అభివృద్ధిపై బీజేపీకి సవాల్..**

వాళ్లు వాళ్లే తోసేసుకుని పోలీసులు కొట్టారని ఆస్పత్రిలో జాయిన్ అయ్యారని కొండా సురేఖ విమర్శించారు. కొత్త కలెక్టరేట్ దగ్గర బీజేపీ నాయకులు నిరసన తెలిపి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. వరంగల్ అభివృద్ధిపై బీజేపీ నాయకులకు సవాల్ చేశారు. వరంగల్‌లో పురాతన ప్రదేశాలను అభివృద్ధి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి.. అప్పుడు మాట్లాడాలని కొండా సురేఖ ఛాలెంజ్ చేశారు.

అక్షరకలం

# డిగ్రీ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనానికి సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారం

**జమ్మికుంట, సెప్టెంబర్29 ( అక్షర కలం ):**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించేందుకు సహకరిస్తున్న సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. రమేష్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి యాజమాన్యం తరఫున డాక్టర్ కే. తిరుపతిని శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం కొనసాగుతుండగా, ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత భోజనం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. రమేష్, డాక్టర్ కే. తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో



పాటు పోషకాహారం అందించడం వారి ఆరోగ్యం, విద్యాభ్యాసానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల అవసరాలను గుర్తించి దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. సమయానికి నాణ్యమైన భోజనం అందడంతో విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై ఏకాగ్రతతో చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దాతల సహకారం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసంతో పాటు సమాజం పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. ఎస్. ఓదెలు కుమార్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా. కే. రాజేంద్రం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడిపేటలో అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సన్మానం.



**అక్షరకలం/?మల్యాల**

: ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదిన సందర్భంగా చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా మల్యాల మండలం గుడిపేట గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ గంగా భవానీ, ఆయా లక్ష్మిలను మంగళవారం బిజెపి నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.?గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్తుకు, తల్లుల ఆరోగ్య సంరక్షణకు వారు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ సన్మానం చేసినట్లు బిజెపి గ్రామ బూత్ అధ్యక్షుడు కోటె మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఇట్టిరెడ్డి లింగారెడ్డి,షేర్ల పరశురాములు,నాగరాజు, జలపతి రెడ్డి, మహేష్, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర రాగసుధ గానామృత కుటుంబ సమ్మేళనం.

**అక్షర కలం / భద్రాచలం**





భద్రాచలంలోని సాయిబాబా టెంపుల్ ఫంక్షన్ హాల్‌లో స్వర రాగసుధ గానామృతం కుటుంబ సమ్మేళనం ఆహ్లాదకరంగా జరిగింది. వార్డు మెంబర్ బొంత రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన ఈ సమ్మేళనంలో అందరూ ఒకే వేదికపై కలుసుకుని పరస్పరం పరిచయాలు పెంచుకున్నారు. అనంతరం పలువురు సభ్యులు తమకు ఇష్టమైన పాటల ను ఆలపిస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. సభ్యులు ఒకరికొకరు బహుమతులు అందజేసుకుని ఆత్మీయతను చాటుకున్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ నిర్వాహకులు భోజన వసతి ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా గడపడంతో సమ్మేళనం సందడిగా సాగింది. కార్యక్రమంలో రమేష్, కొల్లు సునీత, వరలక్ష్మి, బేబీ, రామలక్ష్మి, మాధవి, నాగమణి, మీరా, సుశీల, సౌమ్య, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షులు పచ్చి పులుసు సుబ్బారావు, ప్రముఖ సామాజిక సేవకుడు కడాలి నాగరాజు, పలువురుసభ్యులుతదితరులుహాజరయ్యారు.

## ఖమ్మం త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చిట్టిబాబు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఎన్.చిట్టిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

### పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం నగరంలో మంగళవారం నాడు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. అందులో ముందుగా ఖమ్మం కార్పొరేషన్‌లోని నగర మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నున్నా మాధవరావు మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి చర్చ్ కాంపౌండ్‌లో ఉన్న మున్నూరు కాపు సంఘం నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పొదిలి రవికుమార్ నివాసానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన వారి తండ్రి దేవేంద్రనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నేతాజీ నగర్ రోడ్ నంబర్ 4లో ఆర్టీసీ కండక్టర్ సామినేని లక్ష్మీనారాయణ మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన నివాసానికి చేరుకుని కుమారుడు ఉదయ్ కిరణ్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. తదుపరి కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వెల్లంపల్లి కిషన్‌రావు ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన కుమారుడి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. అక్కడ నుండి బైపాస్ రోడ్, జర్నలిస్ట్ కాలనీ వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్ట్ వడ్డే రామారావు తండ్రి, సీపీఐ (ఎంఎల్) నాయకుడు వడ్డే నాగయ్య ఇటీవల మృతిచెందగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ తర్వాత డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన ఇంజం భద్రమ్మ అనారోగ్య కారణాలతో మృతిచెందగా ఆమె కుమారుడు ధర్మరాజు గృహానికి వెళ్లి నామ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, తాత ప్రసాద్, చల్లగుండ్ల రఘు, హనుమంత రావు, కట్టా



వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, పొదిల రాజేష్, జీవీవీఎల్ నరసింహారావు, దొడ్డా రామారావు, తిరుమలశెట్టి జయ ప్రకాష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, మహేష్, సరిపూడి వెంకటేశ్వర్లు, అప్పారావు, లగడపాటి నవీన్, హరికృష్ణ, నానబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిధిలోని సత్తుపల్లి నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేక చర్చ

**- రూ.5 కోట్ల నియోజకవర్గ అభివృద్ధి నిధులు విడుదల**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

లిసింగరేణి సంస్థ పరిధిలోని నియోజకవర్గాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంపై హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సింగరేణి పరిధిలోని ఎమ్మెల్యేలు, జెన్‌కో, ట్రాన్స్‌కో, సింగరేణి



సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో సింగరేణికి సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి అవసరాలపై సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డా. మట్టా రాగమయి దయానంద్ సమావేశంలో వివరించారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి చర్చించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం విడుదల చేసింది. ఈ నిధులతో నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవకాశం కలగనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గారు మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, జెన్‌కో, ట్రాన్స్‌కో, సింగరేణి సంస్థల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో రైతు-కూలీల భాగస్వామే మార్పుకుమూలం!

### ఏఐకెయంయస్ జాతీయ మహాసభల్లో సామాజిక శాస్త్రవేత్త ప్రొ.మనోరంజన్ మహంతి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం:అధికారంలో రైతు-కూలీల భాగస్వామ్యం పొందిన రోజే రైతు-కూలీల విముక్తికి అర్థం ఉంటుందని ,ఆదిశగా ఏఐకెయంయస్ తన వ్యూహాన్ని రూపొందించుకోవాలని డిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, సామాజిక శాస్త్ర వేత్త ప్రొ.మనోరంజన్ మహంతి ఉద్బోధించారు.మంగళవారం స్థానిక వైరా రోడ్డులోని పియస్ఆర్ పంక్షన్ హాలు(అజ్మీర్ సింగ్ హాలు)లో అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ నాల్గవ జాతీయ మహాసభలలో ప్రారంభిస్తూ ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు.దేశంలోఆహారంతోసహా అనేక ఉత్పత్తి ప్రదాతలైన రైతులు,కూలీలు, కార్మికుల అవసరాలు, హక్కుల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అశ్రద్ధ చూపుతున్నాయని అన్నారు.వారిలో గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్న మెజారిటీ ప్రజలైన రైతు కూలీలు మరింత వివక్షత,అణచివేత కు గురి అవుతున్నారు.వారిలోదళితులు, గిరిజనులు,మహిళలు, పిల్లలు మరింత ఆకలి, పేదరికం,పోషకాహారం లోపం, సామాజిక అణచివేత, కనీస సౌకర్యాలు కొరతతో పేదరికం లో జీవిస్తున్నారని అన్నారు.కేవలం రైతు-కూలీల సమస్యలు,హక్కుల కోసమే కాకుండా అధికారాన్ని సాధించడమే అంతిమ పరిష్కారం అవుతుందని సూచించారు.అదికారం సాదించడం అంటే కేవలం నిర్ణయాలు తీసుకునే నిర్మాణాల్లో ప్రాతినిధ్యం మాత్రమేకాదు.ఉత్పాదక ఆస్తులు పొందకలిగి ఉండడం, సామాజిక, ఆర్థిక, రాజకీయ లక్ష్యాలను సాధించడానికి సంఘటిత మయ్యే సామర్థ్యం కలిగి ఉండాలని అన్నారు.ఆదివాసీ ప్రాంతంలో జల్,జంగిల్,జమీన్ హక్కులను కాపాడాలని అంటే గిరిజన ప్రాంతాల్లో కార్పోరేట్ దోపిడీ కి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రస్థుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం భూమి,నదులు,గనులు,అడవులు ఆత్మనిర్బర్ భారత్ పేరుతో కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని దుయ్య బట్టారు.రైతులు ప్రభుత్వాలు భావిస్తున్నట్లు లబ్దిదారులు కాదు హక్కు దారులని ఆయన అన్నారు.నరేంద్రమోడీ పాసిస్ట్



ప్రభుత్వం మెడలు వంచిన పంజాబ్ రైతు ఉద్యమం,కాక్రోచ్ యువత జంతర్ మంతర్ పోరాటంను ఆయన ప్రశంసించారు.వికశిత్ భారత్ వ్యతిరేకి భారత దేశం వ్యతిరేకి ఎంత మాత్రం కాదని అన్నారు.పాలకులు చెబుతున్నట్లు 7.8 శాతం పెరుగుదల రేటులో రైతుకూలీల స్థానం ఎక్కడని ప్రశ్నించారు.బిజెపి , ఆర్యస్యస్ వందేళ్ళు గా కల్చరల్ అంటే హిందూ భావజాలం వ్యాప్తి, సాంస్కృతిక మార్పు, సరస్వతి విద్యాలయాలు ద్వారా, ఆర్యస్యస్ శాఖల వ్యాప్తి ద్వారా అధికారం చేపట్టారని, స్థిరీకరణ ప్రయత్నం చేస్తున్నారని,ఆభావజాలాన్ని ఓడించాలంటే వివిధ వర్గాలుగా చీలి ఉన్న శ్రామిక వర్గాలు పునాది నుండి అబివృద్ధి , ఐక్యం కావాలని అన్నారు.ఏఐకెయంయస్ సాంప్రదాయిక సంస్థాగత రూపాలు,పోరాటాలతో పాటు శ్రామిక అధికారం కోసం మూడు కోణాల్లో పోరాడాలని పిలుపు నిచ్చారు.నాణ్యమైన విద్యా, వైద్యం,ఉపాధి, సుస్థిర అభివృద్ధి కోసం దిగువ స్థాయి పంచాయతీ రాజ్ సంస్థలనుండి అంచెలంచెలుగా అధికారం కోసం పోరాడాలని అన్నారు.కార్పోరేట్ సంస్థలు, సామ్రాజ్య వాదం తదితర శ్రేణులను ఎదిరించడానికి ప్రాథమిక స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు కలిసివచ్చే స్వపక్షియ శక్తులతో ఐక్య కార్యాచరణ అవసరం అన్నారు.శ్రామిక ప్రజలు అనైక్యత ను పాలకపక్షం తమ ప్రయోజనాల కు వాడుకుంటుంది.సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ,పరస్పరత,సుస్థిరత,సూత్రాలపై ఆదారపడిన సమాజం నిర్మాణం లక్ష్యంగా ఏఐకెయంయస్ తీర్మాణాలు ఉండాలని ఆశించారు.దేశవ్యాప్తంగా రైతు-కూలీలను ఐక్యపరచి నాయకత్వం వహించే దిశగా ఈ ఏఐకెయంయస్ మహాసభల నిర్ణయాలు ఉండాలని ఆకాంక్షించారు.సభకు ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య అధ్యక్షత వహించారు.తొలుత ఆహ్వాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్,టి.వేణు ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతూ ప్రసంగించారు.దేశంలోని నలుమూలల నుంచి హాజరైన రైతుకూలీ సంఘాలు సభలో సంఘిబావ ప్రసంగాలు చేశారు.తమిళనాడుకు చెందిన పీజెంట్ లిబరేషన్ ఫ్రంట్ నేత సెల్వరాజ్ మాట్లాడుతూ మనందరి ఉమ్మడి శత్రువు అయిన కార్పోరేట్,సెప్రాన్ ఫాసిజం కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఓరిస్సా గిరిజన రైతు సలహాదారు విజయ్ ఉపాధ్యాయ మాట్లాడుతూ కార్పోరేట్ శక్తులు గిరిజన పంచాయతీలకు ఉన్న పీసా చట్టాలను కూడా కాలరాచి దోపిడీ కి పాల్పడుతున్నాయని అన్నారు.ఉత్తరప్రదేశ్ కిసాన్ ఏక్తా రైతు నాయకుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశ సంపదను అదానీ,అంబానీ లాంటి కొందరు ఆశ్రిత పెట్టబడీ దారులను వ్యవసాయ రంగం పై దోపిడీ కి ఉసిగొల్పుతుందని అన్నారు.ఏఐకేయుయస్ నాయకుడు కెచ్చెల రంగయ్య, ఏఐకెయంయస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశీస్ మిట్టల్,ఉపాధ్యక్షులు నిర్భయ సింగ్,జెవి చలపతిరావు, కార్యదర్శి బాలచంద్ర షడంగి, సుశాంత్ ఝ, రవీంద్ర సింగ్ భాటియా, జితేంద్ర సింగ్,టీజర్, జలంధర్ సింగ్,శంభూప్రసాద్ సింగ్, సుధాకర్,వి.కోటేశ్వరరావు,చిట్టిపాటి వెంకటేశ్వర్లు,తేజ్ జీత్ చౌదరి,మామిడాల బిక్షపతి, దుర్గా ప్రసాద్,గాదె దివాకర్,పిఓడబ్ల్యు జాతీయ సమన్వయ కర్త గాదె ఝాన్సీ,ఐయఫ్టియు జాతీయ కార్యదర్శి టి.శ్రీనివాస్,పిడియస్ యు జాతీయ సమన్వయ కర్త మహేష్ తదితరులు ప్రారంభ సభలో ప్రసంగించారు.ఏఐకెయంయస్ నాల్గవ జాతీయ మహాసభలు ప్రారంభ సూచికగా ఏఐకెయంయస్ జాతీయ పతాకాన్ని తొలుత ఆసంస్థ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య ఆవిష్కరణ చేశారు.మహాసభల ప్రారంభం కు ముందు వివిధ రాష్ట్రాల కళాకారులు తమ పాటలతో అలరించారు.ఓంగోలు అరుణోదయ కళాకారులు ప్రదర్శించిన ఆజాదీ నృత్యం సభికులను ఆకట్టుకుంది.మంగళవారం ఇక్కడ ప్రారంభం అయిన మహాసభల్లో దేశంలోని 16 రాష్ట్రల నుండి 450 మంది ఏఐకెయంయస్ ప్రతినిధులు పాల్గొంటున్నారు.వివిధ రాష్ట్రల రైతుకూలీ ఉద్యమాలు, ఏఐకెయంయస్ భవిష్యత్తు కార్యాచరణ పై ప్రతినిధులు రెండు రోజుల సమావేశాల్లో చర్చిస్తారు.

## దేవుళ్లను ధనిక పేద అంటూ హిందూవుల మనోభావాలను కించపరిచిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి కార్యకర్తలు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా దేవుళ్లను పేద ధనిక అని విభజించి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం కార్యకర్తలు స్థానిక భగత్ సింగ్ సెంటర్ బుగ్గవాగు వద్ద బిజెపి కార్యకర్తలు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాముడు ధనికుల దేవుడని, శివుడు పేదల దేవుడు అని అర్థం లేని వ్యాఖ్యలు చేసి ఓట్ల కోసం,కుర్చీ కోసం మాట్లాడడం హిందువుల మనోభావాలను కించపరిచినందుకు నిరసనగా నేడు స్థానిక భగత్ సింగ్ సెంటర్ బుగ్గవాగు వద్ద ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసినట్లు రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు దోమల మహేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ నాయకులకు హిందూ ధర్మం మీద విషం చిమ్మడం పరిపాటిగా మారిందని,కుర్చీ కోసం,ఓట్ల కోసం దిగజారి మాట్లాడిన రేవంత్ రెడ్డి బేషరతుగా హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.హిందువులను ఎంత కించపరిచినా వచ్చే ఎన్నికల్లో దేశమంతా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి అధికారంలోకి రాకుండా ప్రజలు శిక్షిస్తారని అన్నారు.దేవుళ్ళను కూడా పేద,ధనిక అని విభజించడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తనానికి,రేవంత్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి,సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు పెద్దబోయిన సునీత,కార్యదర్శి రాజ్ కుమార్ పాసి,ఓరుగంటి నరసింహారెడ్డి (పండు),భజరంగ్ దళ్ నాయకులు ప్రశాంత్,బొడ్డుపల్లి అఖిల్, సంతోష్, రాజు, రవి లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ ఎస్సీ యువతకు ఐటీ రంగం నైపుణ్యంలో ఉచిత శిక్షణ

### రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి జొన్నల పద్మావతి :

**హైదరాబాద్ కరస్పాండెంట్:(( అక్షర కలం : సెప్టెంబర్ 29):**

నిరుద్యోగ ఎస్సీ యువతకు ఐటి రంగంలోని నైపుణ్యాలను పెంపొందించడానికి రెండు కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జొన్నల పద్మావతి ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పీఎం - అజయ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణలో భాగంగా వెబ్ టెక్నాలజీలో 4 నెలలు, అదేవిధంగా జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ శిక్షణకు సంబంధించి మూడు నెలల కోర్సుగా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునే యువతి యువకులు ఏదైనా డిగ్రీ కలిగి 18 సంవత్సరాలు నిండి ఉన్నవారు అర్హులని తెలిపారు. ఈ యొక్క ఉచిత శిక్షణ పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 28వ తేదీ నుండి అక్టోబర్ 9 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఎంపికైన అమ్మాయిలకు, అబ్బాయిలకు హాస్టల్ సౌకర్యం ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9494293610 కు గానీ, 7671980899 ఫోన్ నెంబర్లకి సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు అని సూచించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# డంపింగ్ యార్డు నుంచి విజ్ఞాన నగరిగా..

విజ్ఞానాన్ని వినోదంగా పంచుతున్న కోలకతా సైన్స్ సిటీ ఒకప్పుడు అక్కడికి వెళ్లాలంటే ముక్కుమూసుకోవాల్సిందే. చుట్టూ చెత్తకుప్పలు.. దుర్వాసన.. బీడుభూమి.. కానీ ఇప్పుడు అక్కడికి వెళ్లేవారు ముక్కు మూసుకోవడం కాదు... కళ్లు పెద్దవి చేసుకుని చూడాల్సిందే. ఇదేమీ అతిశయోక్తి కాదు... కోలకతాలోని సైన్స్ సిటీ సాధించిన అద్భుతం. మూడు దశాబ్దాలకు కొద్దిగా ముందువరకు దాదాపు ఒక శతాబ్దం పాటు ఈ ప్రాంతం కోలకతా నగరానికి డంపింగ్ యార్డుగా ఉండేది. నగరంలోని చెత్తను తీసుకొచ్చి పోసే ఈ బీడు భూమి.. నేడు భారత ఉపఖండంలోని ప్రముఖ విజ్ఞాన కేంద్రాల్లో ఒకటిగా రూపాంతరం చెందింది చెత్తను తొలగించి.. జ్ఞానాన్ని నింపారు: నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ ఈ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరిచి, పునరుజ్జీవింపజేసింది. ఒకప్పుడు చెత్తతో నిండిన నేలను పచ్చదనంతోకూడిన అందమైన ఉద్యానవనంగా మార్చి, దాని మధ్యలో ఆధునిక విజ్ఞాన ప్రపంచాన్ని నిర్మించింది. సైన్స్ సిటీ రూపకల్పన వెనుక ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సరోజ్ ఘోష్ ఆలోచన ఎంతో ప్రత్యేకమైనది. పాత డంపింగ్ యార్డును విజ్ఞాన కేంద్రంగా మార్చడంద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని కూడా ప్రజల్లో పెంపొందించవచ్చని ఆయన భావించారు. ఆ ఆలోచనకు సజీవ రూపమే నేటి సైన్స్ సిటీ. చెత్తనుంచి పచ్చదనం.. పచ్చదనం నుంచి విజ్ఞానం.. విజ్ఞానం నుంచి జిజ్ఞాస. ఇదే సైన్స్ సిటీ పరివర్తన కథ. ఇక్కడ విజ్ఞానాన్ని చదవమని చెప్పరు..

చూడమంటారు, తాకమంటారు, అనుభవించమంటారు, ప్రశ్నించమంటారు. సైన్స్ ఎక్స్‌పొరేషన్ హాల్లోకి అడుగుపెట్టగానే ఈ అనుభూతి మరింత స్పష్టమవుతుంది. శాస్త్రంలోని సంక్లిష్టమైన అంశాలను ఇంటరాక్టివ్ ప్రదర్శనలద్వారా సులభంగా అర్థమయ్యేలా రూపొందించారు. సుమారు 5,400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ విభాగం విద్యార్థులు, పిల్లలు మాత్రమే కాకుండా పెద్దల్లోనూ శాస్త్రంపై ఆసక్తిని పెంచేలా రూపొందించబడింది సైన్స్ సిటీలో అత్యంత ఆకర్షణీయమైన అనుభవాల్లో ఒకటి ఫుల్డోమ్ 3డీ డిజిటల్ థియేటర్. ఇక్కడ సినిమా చూస్తున్నామనే భావన కంటే.. మనమే ఆ ప్రపంచంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. ఫుల్డోమ్ 3డీ చిత్రం ప్రేక్షకులను భూమి నుంచి అంగారక గ్రహం వైపు ఒక అద్భుతమైన ప్రయాణానికి తీసుకెళ్తుంది. రాకెట్ ప్రయోగాలు, అంతరిక్షంలో జీవనం, భవిష్యత్తు అంతరిక్ష అన్వేషణ, అంగారకుడిపై జీవం కోసం అన్వేషణ వంటి అంశాలను అత్యాధునిక సాంకేతికతతో చూపిస్తున్నారు. ఆరు హైఎండ్ డిజిటల్ ప్రొజెక్టర్లతో దాదాపు 3 కోట్ల పిక్సెల్స్ ప్రభావవంతమైన రిజల్యూషన్, 23 మీటర్ల వ్యాసంతో కూడిన డోమ్ 2డీ, 3డీ అనుభవాన్ని అందించడం ఈ థియేటర్ ప్రత్యేకత. అంటే.. అంతరిక్షాన్ని పుస్తకంలో చదవడం కాదు.. కళ్లముందే విశ్వానికి ప్రయాణించడం! సైన్స్ సిటీలో అంతరిక్ష అనుభవాలకు ఉన్న ఆదరణకు సందర్శకుల సంఖ్యే నిదర్శనం. 1997లో ఏర్పాటైన స్పేస్ థియేటర్ దాదాపు రెండున్నర దశాబ్దాల కార్యకలాపాల్లో సుమారు 77లక్షల మంది సందర్శకులను ఆకర్షించింది. 2019లో దాన్ని భారతదేశపు తొలి ఫుల్డోమ్ 3డీ డిజిటల్ థియేటర్‌గా అప్‌గ్రేడ్ చేసిన తర్వాత కూడా ప్రజాదరణ కొనసాగింది. కొత్త ఫుల్డోమ్ చిత్రాలను ఇప్పటికే 17.5 లక్షలకు పైగా మంది వీక్షించినట్లు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ అధికారులు తెలిపారు.ాాశ్రీంశీ =ఖుఎ – వినబడటం లేదా.. బొద్దింకల రణన్నినాదం? వాతావరణ మార్పు.. భవిష్యత్తును ముందే చూపించే ప్రయోగశాల: సైన్స్ సిటీలోని ప్రదర్శనలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు. వాతావరణ మార్పు వంటి ప్రపంచవ్యాప్త సమస్యలను కూడా ప్రజలకు అర్థమయ్యే రీతిలో చూపిస్తున్నారు. హోలోగ్రాఫిక్ ఫ్యాన్లు, ఇమర్సివ్ రైడ్లు, వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ, మల్టీ–టచ్ ఇంటర్‌ఫేస్లు, ప్రొజెక్షన్ మ్యాపింగ్, డిజిటల్ వాల్స్ వంటి సాంకేతికతలను ఉపయోగించి హీట్‌వేవ్స్, సముద్ర మట్టాల పెరుగుదల, హిమనదుల కరుగుదల, తుఫానులు వంటి అంశాలను అనుభవాత్మకంగా వివరిస్తున్నారు. ఇక్కడ శాస్త్రం అంటే కేవలం సూత్రాలు కాదు... మన చుట్టూ జరుగుతున్న మార్పులను మనమే అర్థం చేసుకోవడం. ప్రశ్నించండి.. పరిశీలించండి.. తెలుసుకోండి: సైన్స్ సిటీ ప్రధాన లక్ష్యం ఒక– శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం. అందుకే ఇక్కడ విద్యార్థుల కోసం ఉపన్యాసాలు, ఇంటరాక్టివ్ ప్రదర్శనలు, ప్రశ్నోత్తర కార్యక్రమాలు, సైన్స్ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు. చంద్రయాన్–2 ప్రయోగం ఏడో వార్షికోత్సవం సందర్భంగా 2026 జూలైలో నిర్వహించిన ప్రత్యేక సైన్స్ లెక్చర్‌కు సుమారు 300 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విశ్వం, కాస్మాలజీ, చంద్రయాన్ వంటి అంశాలపై జరిగిన చర్చలో విద్యార్థులు ఉత్సాహంగా ప్రశ్నలు అడిగారు. చెత్తకుప్ప ఒక పాఠంగా మారినప్పుడు... సైన్స్ సిటీని చూస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. పర్యావరణాన్ని నాశనం చేసిన భూమినే.. పర్యావరణం, విజ్ఞానం, విద్యకు ప్రతీకగా మార్చవచ్చు. ఒకప్పుడు నగర చెత్తను మోసిన భూమి.. ఇప్పుడు పిల్లల కలలకు రెక్కలు తొడుగుతోంది. ఒకప్పుడు దుర్వాసనతో నిండిన ప్రదేశం.. ఇప్పుడు శాస్త్ర జిజ్ఞాసతో నిండిపోయింది. ఒకప్పుడు బీడుభూమి.. ఇప్పుడు పచ్చదనంతో కళకళలాడుతోంది. ముఖ్యంగా.. ఒకప్పుడు నగరానికి సమస్యగా కనిపించిన భూమి.. ఇప్పుడు జ్ఞానాన్ని పంచే ఆస్తిగా మారింది. ఇదే కోలకతా సైన్స్ సిటీ చెప్పే గొప్ప సందేశం. అందుకే సైన్స్ సిటీ ఒక విజ్ఞాన కేంద్రం మాత్రమే కాదు.. డంపింగ్ యార్డు కూడా ఒక రోజు జ్ఞాన దీపం వెలిగించే ప్రదేశంగా మారగలదని నిరూపించిన స్ఫూర్తిదాయక ప్రయోగం. హైదరాబాద్ పిఐబి నేతృత్వంలో కోల్‌కతాకు వెళ్లిన మీడియా ప్రతినిధుల పర్యటనలో భాగంగా సైన్స్ సిటీని సందర్శించే అవకాశం లభించింది. ఈ ఐదు రోజుల పర్యటనలో ఇక్కడి సుందర్‌బన్ ప్రాంతాల్లో రక్షణ, విజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతులు, సంస్కృతి తదితర అంశాలపై మీడియా ప్రతినిధులు క్షేత్రస్థాయి అవగాహన పొందారు.



# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి... అదనపు కలెక్టర్ శ్రీజ

### పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్స్‌ను పూర్తి చేయాలి

### ఆసుపత్రుల్లో పార్కింగ్, ఇతర ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

### లోపాలున్న డయాగ్నస్టిక్ కేంద్రాలపై చట్టప్రకారం చర్యలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం–2010ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వైద్య సేవలందించే సంస్థలు నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్--2010 క్రింద జిల్లా స్థాయి అప్రోప్రియట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలు, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, తనిఖీలు, ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ కేంద్రాల స్థితిగతులపై కమిటీ సమీక్షించింది.

**పెండింగ్ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ పూర్తి చేయాలి :**

జిల్లాలో పర్మినెంట్ రిజిస్ట్రేషన్, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియను వచ్చే నెలలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియలో నిబంధనలు, కనీస ప్రమాణాలు, అవసరమైన అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

**పార్కింగ్ విషయంలో ఆసుపత్రుల వర్గీకరణ :**

ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ సౌకర్యాన్ని పరిశీలించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.




ఆసుపత్రుల్లో పార్కింగ్ సదుపాయంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. అదే సమయంలో 10 పడకల లోపు ఉన్న నర్సింగ్ హోమ్‌ల విషయంలో పార్కింగ్ అంశాన్ని అనవసరంగా ప్రతిబంధకంగా మార్చకుండా, నిబంధనలకు అనుగుణంగా వాటిని వర్గీకరించి, అర్హత ఉన్న సంస్థలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.

**లోపాలున్న డయాగ్నస్టిక్ కేంద్రాలపై కఠిన చర్యలు :**

జిల్లాలో ఇప్పటికే 16 డయాగ్నస్టిక్ కేంద్రాలను తనిఖీ చేయగా, పలు లోపాలు గుర్తించినట్లు అధికారులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేసి, గుర్తించిన లోపాలను నిర్దేశిత గడువులోగా సరిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. లోపాలను సరిదిద్దని సంస్థలకు రిజిస్ట్రేషన్ ఇవ్వకూడదని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం సంస్థలను సీజ్ చేసి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సమీక్ష :**

2026 జూలై 27 నుంచి ఇప్పటి వరకు ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 29 దరఖాస్తులు అందగా, 20 ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు, 9 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు సమావేశంలో తెలిపారు. పర్మినెంట్/రెన్యువల్ పర్మినెంట్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 52 దరఖాస్తులు అందగా, 16 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు, 24 దరఖాస్తులను ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి పంపినట్లు వివరించారు. ట్రాఫిక్ అంశం కారణంగా 3 దరఖాస్తులకు సిఫార్సు చేయలేదని అధికారులు తెలిపారు.

**నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు :**

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్, మౌళిక సదుపాయాలు, సిబ్బంది, పరికరాలు, రికార్డుల నిర్వహణ తదితర కనీస ప్రమాణాలను పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే సంస్థలకు ముందుగా నోటీసులు జారీ చేసి, నిర్దేశిత గడువులోగా లోపాలను సరిదిద్దుకునే అవకాశం కల్పించాలని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలును మరింత పటిష్టం చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. నరేందర్, కమిటీ సభ్యులు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో కేసులకు సత్వర పరిష్కారం -- సమయం,ఖర్చు ఆదా

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి జి.నిష్కా పత్రుడు

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లాలో 11 మంది శిక్షణ పొందిన మధ్యవర్తులు అందుబాటులో

జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఉచిత మధ్యవర్తిత్వ సేవలు

కేసుల్లో రాజీకి అవకాశం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి

కోర్టుల్లో కేసులు ఉన్న కక్షిదారులు సమయం,ఖర్చు ఆదా చేసుకునేందుకు మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకుని వివాదాలను త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.నిష్కా పత్రుడు సూచించారు. కేంద్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్న మధ్యవర్తిత్వ 3.ఓ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కోర్టు హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.నిష్కా పత్రుడు మధ్యవర్తిత్వం ద్వారా కేసులు ఏ విధంగా పరిష్కరించుకోవచ్చు అనే విషయాలను కూలంకషంగా వివరించారు.సివిల్ ప్రొసీజర్ కోడ్




సెక్షన్ 89 కింద ఉన్న ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల్లో మధ్యవర్తిత్వం ఒకటని తెలిపారు. మధ్యవర్తిత్వంలో ఒక తటస్థ వ్యక్తి ఇరు పక్షాలతో మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకుని, ఇద్దరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించేలా సహకరిస్తారని వివరించారు. మధ్యవర్తి ఎవరి పక్షానా ఉండరని, ఎలాంటి నిర్ణయాన్ని బలవంతంగా రుద్దరని, చివరి నిర్ణయం ఇరు పక్షాల అంగీకారంతోనే జరుగుతుందన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం 11 మంది శిక్షణ పొందిన మధ్యవర్తులు అందుబాటులో ఉన్నారని తెలిపారు.వైవాహిక వివాదాలు, కుటుంబ వివాదాలు,ఆస్తి మరియు భూ వివాదాలు,డబ్బు సంబంధిత వివాదాలు,వ్యాపార వివాదాలు తదితర రాజీకి అవకాశం ఉన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.కోర్టులో కేసు ఉన్న కక్షిదారులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి మధ్యవర్తిత్వం ద్వారా కేసును పరిష్కరించుకోవాలని కోరితే, నిబంధనల ప్రకారం మధ్యవర్తిని నియమించి ఇరుపక్షాలతో చర్చలు జరిపే అవకాశం కల్పిస్తామని తెలిపారు.అలాగే రాజీకి అవకాశం ఉన్న కేసులను న్యాయమూర్తి మధ్యవర్తిత్వానికి పంపవచ్చని, ఇరువర్గాలు కూడా విజ్ఞప్తి ద్వారా ఈ అవకాశాన్ని కోరవచ్చని తెలిపారు.మధ్యవర్తిత్వం కోరిన కక్షిదారులకు నిబంధనల ప్రకారం మధ్యవర్తిని నియమిస్తామని తెలిపారు.మధ్యవర్తి ఇరువర్గాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని,ఇద్దరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదిరేలా సహకరిస్తారని వివరించారు.మధ్యవర్తిత్వ సమయంలో వెల్లడించిన విషయాలను ఒక పక్షానికి వ్యతిరేకంగా ఉపయోగించలేరని స్పష్టం చేశారు.దీంతో ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ సమస్యలను మధ్యవర్తి ముందు వివరించుకునే అవకాశం ఉంటుందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు సుమారు 2,000 కేసులను మధ్యవర్తిత్వానికి అనుకూలమైనవిగా గుర్తించగా, 148 కేసులను ఇప్పటికే న్యాయమూర్తికి పంపించినట్లు తెలిపారు.అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించే ప్రచార కార్యక్రమంలో మరిన్ని కేసులను మధ్యవర్తిత్వానికి పంపించి,వీలైనన్ని కేసులను సత్వరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దీంతో కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరు పక్షాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతాయని వివరించారు. కాబట్టి జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు కోర్టుల్లో కేసులు ఉన్నప్పుడు రాజీకి అవకాశం ఉన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రంగంపేట సొసైటీలో మహాజనసభ......

**కొల్చారం, సెప్టెంబర్ 29(అక్షర కలం)**

రంగంపేట ప్రాథమిక రైతు సహకార సంఘం పరిధిలోని రైతులకు శుభవార్త 4 కోట్ల వ్యయం తో 5 వేల మెట్రిక్ టన్నుల గోదాం మంజూరు అయ్యింది అని అలాగే, సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల సౌలభ్యం కోసం ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ ను అందుబాటులో ఉంచుతామని కొల్చారం మండలం రంగంపేట సొసైటీ చేర్మెన్ అరిగే రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం



నాడు కొల్చారం మండలం రంగంపేట సొసైటీ అధ్యక్షుడు అరిగే రమేష్ అధ్యక్షత న మహాజన సర్వసభ్య సమావేశన్నీ ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి పాలక మండలి డైరెక్టర్లు, తో పాటు రైతులు హాజరయ్యారు. పలు ఖిలక అంశాల పై సమావేశం లో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అరిగే రమేష్ కుమార్ మాట్లాడుతూ పూర్వీకుల సమయ స్ఫూర్తితో సొసైటీకి స్థలం ఉంచడంతో 5వేల మెట్రిక్ టన్నుల గోదాం మంజూరు అయ్యింది అని తెలిపారు. ఇక నుండి సొసైటీ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ ను రైతులకు అందుబాటులో ఉంచుతాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ నవీన్ యాదవ్, ఉపాధ్యక్షుడు మోత్కు మల్లేశం, డైరెక్టర్లు లింగన్నగారి ప్రవీణ్ రెడ్డి,ఏర్పుల రమేష్, గోపిగారి దుర్గేష్, లంబడి బుజ్జి బాయి,జనార్దన్ గౌడ్, సాయిలు,జీవయ్య,ఎలుక పాపమ్మ, ఆకుల రమేష్, మంగగారి సంఘమేశ్వర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, తుక్కపూర్ సర్పంచ్ ఆంజనేయులు తో పాటు రైతులు రవీందర్ గౌడ్, దుర్గేష్, రమేష్ జనార్దన్ రెడ్డి, అల్లు మల్లారెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆధార్ ఎన్రోల్మెంట్ మెరుగుపడాలి.

**ఆధార్ అప్డేట్ ను నిబంధనల ప్రకారం చేయాలి.**

**విద్యార్థుల ఆధార్ నమోదుకు ప్రత్యేక శిబిరాల ఏర్పాటు.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జిల్లాలో విద్యార్థుల ఆధార్ ఎన్రోల్మెంట్ మెరుగుపడాలని, ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఆధార్ కార్డులను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఎల్ఏఎంసి (డిస్టిక్ లెవెల్ ఆధార్ మానిటరింగ్ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంతమంది నకిలీ సర్టిఫికెట్స్ తో పలు ప్రయోజనాలు పొందేందుకు ఆధార్ కార్డులలో ఇష్టానుసారం మార్పులు, చేర్పులు చేసుకుంటారని ఇలాంటి వాటికి చోటు లేకుండా నిబంధనల ప్రకారం ఆధార్ కార్డుల అప్డేట్ చేయాలన్నారు. విద్యా సంస్థలతో పాటు అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలందరికీ ఆధార్ కార్డులు ఉండాలన్నారు. ఇందుకోసం అన్ని మండలాల్లోని గ్రామ పంచాయతీలతోపాటు మున్సిపాలిటీలలో బాల ఆధార్ కేంద్రాలు, ఇతర ప్రత్యేక శిబిరాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాన్ని అనుసరించి ఆధార్ కార్డులో పుట్టిన తేదీ నమోదు చేయాలని, పేర్లు, చిరునామా, తదితర మార్పుకు నిబంధనలను అనుసరించి ముందుకెళ్లాలన్నారు. ఆధార్ ఎన్రోల్మెంట్ కిట్స్ కొరతను అధిగమించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దేశ పౌరుల గుర్తింపుకు ఆధార్ కార్డులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నందున ఆధార్ కేంద్రాల నిర్వహకులు, సంబంధిత అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, డిడబ్ల్యుఓ సునంద, డిఇఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఎల్డిఎం శ్రీనివాసరావు, డిఎల్పిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆధార్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర, ఈడియం శివ, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు, ఆధార్ కేంద్రాల నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట









## అతడు లేకుండా 2027 వరల్డ్‌కప్‌కు వెళ్లలేం: అశ్విన్

తొలి వన్డేలో కుల్దీప్ యాదవ్ తన స్పిన్ మాయజాలంతో వెస్టిండీస్ బ్యాటింగ్‌ను దెబ్బతీశాడని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. వెస్టిండీస్‌తో తొలి వన్డేలో అదరగొట్టిన టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌పై అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించాడు. వెస్టిండీస్‌ను 295 పరుగులకు పరిమితం చేయడంలో అతను కీలక పాత్ర పోషించాడన్నారు. 2027 వన్డే ప్రపంచకప్ కోసం దక్షిణాఫ్రికాకు వెళ్లే భారత జట్టులో కుల్దీప్ కీలక సభ్యుడిగా ఉండాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో అశ్విన్ మాట్లాడారు. కుల్దీప్‌ది ఇది కమ్‌బ్యాక్ అని చెప్పడం సరికాదు అని, ఇప్పటికే దాదాపు 200 వికెట్లు తీసుకున్నాడని అతను ఛాంపియన్ స్పిన్నర్ అని కొనియాడారు. అతను లేకుండా మనం దక్షిణాఫ్రికాకు వెళ్లలేమని హెచ్చరించాడు కౌంటీ క్రికెట్ ఆడటం కుల్దీప్‌కు ఎంతో ఉపయోగపడిందని, అక్కడ వికెట్లు తీసి మంచి రిథమ్‌లోకి వచ్చిన అతను అదే జోరును వెస్టిండీస్‌పై కూడా కొనసాగించాడని అశ్విన్ కొనియాడాడు. జాన్ క్యాంప్‌బెల్, జస్టిన్ గ్రీవ్స్, షాయ్ హోప్, జువెల్ ఆంద్రూలను పెవిలియన్‌కు పంపి నాలుగు కీలక వికెట్లు పడగొట్టారని, ఆ తర్వాత విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ సెంచరీలతో భారత్ లక్ష్యాన్ని సులభంగా ఛేదించిందన్నారు. కోహ్లీ 88 బంతుల్లో 139 పరుగులతో చెలరేగినా.. కుల్దీప్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కడం గొప్పవిషయమన్నారు. తొలి వన్డే విజయంతో భారత్ సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. రెండో వన్డే సెప్టెంబర్ 30న జరగనుంది.

## ఏడో నెలలోనూ ఆగని పరుగు... గర్భంతోనే గట్టిగా ఛాలెంజ్ చేసిన జెన్నీ

ఏడో నెల గర్భంతో ఉన్నప్పటికీ కఠినమైన హైరోస్ అనే ఫిట్‌నెస్ రేస్‌ను పూర్తి చేసిన భారతీయ మహిళ జెన్నీ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాఫిక్ గా మారారు. 37 ఏళ్ల జెన్నిఫర్ గర్భధారణ సమయంలో తన ఫిట్‌నెస్ ప్రయాణాన్ని కొనసాగిస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు. గర్భం అంటే విశ్రాంతి మాత్రమేనా? లేక శరీరం సహకరిస్తే ఫిట్‌నెస్‌ను కొనసాగించవచ్చా? ఈ చర్చకు తెరతీసేలా భారతీయ మహిళ జెన్నీ చేసిన హైరోస్ రేస్ పూర్తి చేశారు. ఏడో నెల గర్భంతోనూ ఆమె 8 కిలోమీటర్ల రన్నింగ్‌తో పాటు పలు ఫిట్‌నెస్ ఛాలెంజ్‌లను పూర్తి చేశారు. అయితే ఈ ప్రయాణం వెనుక కేవలం పట్టుదల మాత్రమే కాదు ఎన్నో జాగ్రత్తలు, శరీరాన్ని అర్థం చేసుకునే అవగాహన, వైద్యుల పర్యవేక్షణ కూడా ఉన్నాయి. కోల్‌కతాలో పుట్టి పెరిగిన జెన్నీ ప్రస్తుతం చైనాలోని షాంఘైలో నివసిస్తున్నారు. గత 15 ఏళ్లుగా ఫిట్‌నెస్ ఆమె జీవితంలో భాగంగా ఉంది. షాంఘైలో ఫిట్ నెస్ రేసుకు సంబంధించిన హైరోస్ సంస్థలో పనిచేస్తున్నారు. ఓ ఫిట్‌నెస్ సెంటర్‌కు ఫౌండర్, కోచ్‌గా కూడా ఉన్నారు. గర్భం దాల్చిన తర్వాత కూడా రేసుల్లో పాల్గొనాలని జెన్నీ నిర్ణయించుకున్నారు. ముంబైలో జరిగిన హైరోస్ ఆమెకు గర్భధారణ సమయంలో రెండో పోటీ జరిగింది. అంతకుముందు ఐదు నెలల గర్భంతో జపాన్‌లో జరిగిన హైరోస్ కూడా ఆమె పూర్తి చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



## చిన్న సినిమాలను తొక్కిపెడితే ఊరుకోం : డైరెక్టర్ షిరాజ్ మెహదీ

తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాల పట్ల వివక్ష తీవ్రస్థాయికి చేరిందని, కష్టపడి నిర్మించిన చిత్రాలకు థియేటర్లు ఇవ్వకుండా ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లను నాశనం చేస్తున్నారని 'ఓ అందాల రాక్షసీ' మూవీ మేకర్, హీరో షిరాజ్ మెహదీ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరి సహకారంతో, మంచి సాంకేతిక నిపుణులతో ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించానని, అయితే ఈ సినిమాను సరిగ్గా థియేటర్లలో విడుదల చేస్తే రికార్డులు బద్దలవుతాయని ధీమా వ్యక్తం చేశారు. సినిమా థియేటర్ల కేటాయింపులో ఎదురవుతున్న అన్యాయంపై ఇప్పటికే 40 కి పైగా ప్రెస్ మీట్లు, 50 ఇంటర్వ్యూలు ఇచ్చినట్లు తెలిపారు.

×"క్యూబ్, యుఎఫ్ఒలు దోపిడీ చేస్తున్నాయి"×

సెన్సార్ నిబంధనలు, ఏడీసీసీ ప్రాసెస్ పేరుతో చిన్న నిర్మాతల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని షిరాజ్ ఆరోపించారు. క్యూబ్, యుఎఫ్ఒ డిజిటల్ ప్రొవైడర్లు వారానికి రూ. 2,000 లో చేసే పనికి ప్రతి థియేటర్ నుండి రూ. 10 వేల నుండి ?12 వేల వరకు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ విధానం వల్ల చిన్న నిర్మాతలు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారని తెలిపారు.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ చిన్న ప్రొడ్యూసర్లకు, డైరెక్టర్లకు అండగా నిలవకపోగా, నల్లుల లాగా నలిపేస్తోందని ధ్వజమెత్తారు. ఐనాక్స్, పివిఆర్, ఏషియన్ ఫిల్మ్స్ వంటి ప్రముఖ మల్టీప్లెక్స్ కాంప్లెక్స్‌లు మొదట థియేటర్లు ఇస్తామని చెప్పి, చివర్లో హ్యాండ్ ఇచ్చారని, దీనిపై చట్టపరంగా నోటీసులు ఇచ్చామని, హైకోర్టు నుండి సమన్లు కూడా వెళ్లాయని పేర్కొన్నారు.

## ప్రభాస్ రివీల్ చేసిన 'రోమియో జూలియట్' మూవీ స్టోరీ గ్లింప్స్

**హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ జెన్‌జెడ్ లవ్ డ్రామా 'రోమియో జూలియట్'. భార్గవ్ మాచర్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నవ రస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గడ్డం రాకేష్ రెడ్డి, రుద్రదేవ్ మాడిరెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.**

సాధారణంగా తెలుగు సినిమాలు ఫస్ట్ షో పడే వరకు కథను, కథలోని కీలక అంశాలను సీక్రెట్‌గా ఉంచుతాయి. అయితే 'రోమియో జూలియట్' మేకర్స్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు దాదాపు నాలుగు వారాల ముందే.. ఈరోజు చిత్రంలోని స్టోరీ రివీల్ వీడియోను విడుదల చేశారు. అక్టోబర్ 23, 2026న థియేటర్లలోకి రానున్న ఈ సినిమా కథలోని కోర్ పాయింట్‌ను ముందుగానే ప్రేక్షకులకు పరిచయం చేయడం టాలీవుడ్‌లో అరుదైన ప్రయత్నంగా చెప్పొచ్చు. తమ కంటెంట్, డిఫరెంట్ నెరేటివ్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తోంది. మరో ప్రత్యేకత ఏమిటంటే.. వరల్డ్ రెబల్స్ డే సందర్భంగా, రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజునే 'రోమియో జూలియట్' థియేటర్లలోకి రానుంది. ప్రభాస్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈ స్టోరీ రివీల్ గ్లింప్స్‌ను విడుదల చేసి.. చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ తెలిపారు. గ్లింప్స్ విషయానికి వస్తే.. ఇందులో హీరో ఒక లోకల్ గన్ డీలర్‌ను కలసి ఓ ఆయుధాన్ని కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తాడు. ఓ అమ్మాయిని చంపాలనే ఉద్దేశంతో ఆ ఆయుధాన్ని కొనుగోలు చేయాలని చూస్తాడు. అక్కడి నుంచి కథ మోడరన్ రిలేషన్స్ చుట్టూ తిరిగే కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. వన్ నైట్ స్టాండ్, హుక్‌అప్, ఫ్లింగ్, బెంచింగ్, సిట్యుయేషన్‌షిప్, బాయ్ బెస్టీ వంటి నేటి రిలేషన్‌షిప్ టెర్మ్స్‌ను హీరో వివరించే విధానం ఆసక్తికరంగా ఉంది. దీంతో 'రోమియో జూలియట్' ఒక సాధారణ లవ్ స్టోరీ కాదనే విషయం స్పష్టమవుతోంది. ప్రస్తుత జెన్‌జెడ్ తరం ప్రేమను, రిలేషన్‌షిప్స్‌ను, గొడవలు, బ్రేకప్స్‌ను ఎలా చూస్తోంది? సిట్యుయేషన్‌షిప్స్, సోషల్ మీడియా, పబ్లిక్ బ్రేకప్స్, మారుతున్న రిలేషన్‌షిప్ అంశాలు కథలో కీలకంగా ఉండనున్నాయి. ముఖ్యంగా 18 నుంచి 25 ఏళ్ల వయసున్న యువతను టార్గెట్ చేస్తూ.. వాళ్లకు తెలిసిన భాష, రిలేషన్‌షిప్ డైనమిక్స్‌తో కథను తెరకెక్కించినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. బోల్డ్ ప్రిమైజ్, కాంటెంపరరీ ట్రీట్‌మెంట్‌తో విడుదలైన ఈ స్టోరీ రివీల్ గ్లింప్స్ ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఆసక్తిని పెంచుతోంది. జెన్‌జెడ్ రిలేషన్‌షిప్స్‌ను డిఫరెంట్ యాంగిల్‌లో చూపించే ప్రయత్నంగా 'రోమియో జూలియట్' ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'రోమియో జూలియట్'కు భార్గవ్ మాచర్ల, ప్రశాంత్ రాఘతి కథ అందించారు. గోపి సుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. అభిరాజ్ నాయర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, యువ కిరణ్ ఎడిటింగ్. కార్తా ప్రొడక్షన్స్ ధీరజ్ పొనుగోటి, ప్రకీర్తి ఉప్పలపాటి ప్రొడక్షన్ డిజైన్. తారాగణం: హర్షిత్, విశాఖ ధీమాన్, వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శీను, అజయ్ ఘోష్, అజయ్






# ఘోర ప్రమాదం

## -- రైలు ఢీకొని 100 గొర్రెల మృతి

## --రైతుకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

అక్షరకలం బీబీనగర్



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఔషాపూర్ సమీపంలోని కేపాల్ వద్ద దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో సుమారు 100 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతిచెందిన గొర్రెలు యాదాద్రి-భువనగిరి జిల్లా జూలూరు గ్రామం అలీనగర్‌కు చెందిన బాలమోని కిష్టయ్యకు చెందినవిగా గుర్తించారు. కాజీపేట నుంచి హైదరాబాద్ నాంపల్లి వైపు వెళ్తున్న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ శబ్దానికి భయపడిన గొర్రెలు



ఒక్కసారిగా రైల్వే పట్టాలపైకి పరుగులు తీశాయి. ఆ సమయంలో సమీపంలో నిద్రిస్తున్న గొర్రెల కాపరి వాటిని అదుపు చేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే రైల్వే అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ విషాద ఘటనతో కాపరి కుటుంబంతో పాటు గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గొర్రెలు మేకలు ట్రైన్ ఆక్సిడెంట్ లో చనిపోవడం తొ, ప్రమాదం జరిగిన వెంటనే భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మానవతా దృక్పధం తొ చలించి వెంటనే లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ప్రభుత్వం నుండి కూడ సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట బీబీనగర్ మండలం పిఎసిఎస్ చైర్మన్ పుట్టల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామ సర్పంచులు, ఉప్పసర్పంచులు, వార్డుమెంబర్లు, చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకుల పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలకు రీసర్వేతో పరిష్కారం -- ఆర్డీవో అశోక్ రెడ్డి



చిట్యాల, సెప్టెంబర్ 29 ( అక్షర కలం )

రైతుల భూ సమస్యలకు రీ సర్వేతో అవుతుందని నల్గొండ అశోక్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో భూముల రీసర్వేకు సంబంధించి ప్రత్యేక గ్రామసభను మంగళవారం రెవిన్యూ అధికారులు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రూపాని సుశీల అధ్యక్షతన జరిగిన సమావేశానికి నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో అశోక్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రెండు గ్రామాల్లో భూముల రీ సర్వే నిర్వహించేందుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైందన్నారు. ఇందులో మొదటి గ్రామమైన పిట్టంపల్లిలో రీసర్వే ప్రక్రియ పూర్తయిందని, రెండో గ్రామమైన పేరేపల్లి ప్రస్తుతం రీసర్వే కొనసాగుతోందని తెలిపారు. పేరేపల్లి గ్రామ పరిధిలోని 318 సర్వే నంబర్లలో ఉన్న భూములను సమగ్రంగా సర్వే చేయనున్నట్లు వెల్లడించారు. రీ సర్వేలో ముందుగా గ్రామ సరిహద్దులు, గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, అనంతరం పట్టా భూములు, రహదారుల సర్వే చేపట్టనున్నట్లు వివరించారు. రైతులు తమ భూముల వద్ద సర్వే సమయంలో స్వయంగా హాజరై హద్దు రాళ్లను చూపించాలని సూచించారు. దీనివల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే ప్రతి రైతు భూమికి భూధార్ ఎల్ పి ఎం నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు. రీసర్వే ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గ్రామస్థులు, రైతులు సర్వే బృందానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ విజయ్ కుమార్, ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి, సర్వేయర్ రజనీకాంత్, జిపిఓ యాదయ్య పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంటలో సీఎం దిష్టిబొమ్మ దహనం..

జమ్మికుంట, సెప్టెంబర్ 29 (అక్షర కలం):



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన రాముడు, శివుడికి సంబంధించిన వ్యాఖ్యలను నిరసిస్తూ జమ్మికుంట గాంధీ చౌరస్తాలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. రాముడు, శివుడిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా బీజేపీ నాయకులు, పోలీసుల మధ్య స్వల్ప తోపులాట జరిగినట్లు నాయకులు తెలిపారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర స్థాయిలోనూ తీవ్రంగా స్పందించింది. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాసకొటి గణేష్, పూల్లూరి ఈశ్వర్, బచ్చు శివన్న, పల్లపు రవి, ఆకుల పోచయ్య, తూర్పాటి శంకర్, నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన పీఆర్సీ సాధనకు కృషి చేస్తా : ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి

చిట్యాల : సెప్టెంబర్ 29, ( అక్షర కలం )



ఉపాధ్యాయ, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ సాధించే విషయంలో తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. చిట్యాల పురపాలక పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయూ సంఘం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి భావసారూప్యత కలిగిన సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా మెరుగైన పీఆర్సీ సాధన కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. దేశ పునర్నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీలతో పాటు ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, ఏ. పద్మజ, కోనం శ్రీనివాస్, సీహెచ్. ప్రసన్న, ఎండీ. సాదిక్, ఎం. సౌమ్య, ఎస్. ప్రవీణ్‌లు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి పూల మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి ఎలకరాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహమే బలం.. మిత్రుడికి స్వయం ఉపాధి కల్పించిన స్నేహితులు

చిట్యాల ! సెప్టెంబర్ 29, (అక్షర కలం)



చిన్ననాటి స్నేహానికి వయసుతో సంబంధం లేదని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన 2002--2003 టెన్త్ క్లాస్ మిత్రబృందం నిరూపించింది. చదువుకునే రోజుల్లో కలిసి మెలిసి తిరిగిన బాల్య మిత్రులు రెండు దశాబ్దాలు గడిచినా తమ స్నేహబంధాన్ని కొనసాగిస్తూ కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలుస్తున్నారు. తమ మిత్రుడు బత్తుల శ్రీకాంత్‌కు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో 2002--2003 టెన్త్ క్లాస్ మిత్రబృందం సుమారు రూ.35 వేల ఆర్థిక సహకారం అందించి స్వీట్ అండ్ మిక్చర్ బండి వ్యాపారాన్ని ప్రారంభింపజేసింది. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక వ్యాపార బండి మాత్రమే కాదని, తమ స్నేహానికి గుర్తుగా, ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. కష్టకాలంలో మిత్రుడికి అండగా నిలిచి, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాంత్ ప్రారంభించిన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, ఆయన ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నీలకంఠం లింగస్వామి, సాగర్ల నాగరాజు, గుండెపురి లింగస్వామి, చేకూరి గణేష్, గుత్తా కుశల్ కుమార్ రెడ్డి, ఎడ్ల రాములు, ఏర్పుల పరమేష్, గుండెపురి శేఖర్, గుండెపురి కృష్ణతో పాటు పలువురు మిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆసిఫ్ నగర్ కాలువ అభివృద్ధికి కలెక్టర్ ఆదేశాలు

## -- బైక్‌పై 4.5 కి.మీ. పరిశీలన

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





వివిజి రాంజి కింద ఆసిఫ్ నగర్ కాలువలో పూడికతీతతో పాటు, గుర్రపు డెక్క, నాచు లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ డిఆర్డిఓ ను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, అక్కినేపల్లి నుండి చిప్పలపల్లి వరకు ఆసిఫ్ నగర్ కాలువను పరిశీలించారు. అసిఫ్ నగర్ కాలువలో పూడిక తీత, గుర్రపుడెక్క, నాచు, తూటి ఆకులు ఉండడంవల్ల నీరు కిందికి వెళ్ళటం లేదని, తద్వారా ఆయకట్టుకు నీరందడం లేదని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ మోటార్ సైకిల్ పై సుమారు 4.5 కిలోమీటర్ల వరకు కాలువను పరిశీలించారు. అనంతరం డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తో మాట్లాడుతూ ఆసిఫ్ నగర్ కాలువలో అవసరం ఉన్న చోట వివీజీ రాంజీ కింద గుర్రపు డెక్క, నాచు, పూడిక తొలగించే చర్యలు చేపట్టాలని, పనులు చేపట్టేందుకు అంచనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, పనులు చేపట్టే అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేయాలని చెప్పారు. ఆసిఫ్ నగర్ కాలువలో పూడికతీత,గుర్రపు డెక్క, నాచు, తూటి ఆకులు తొలగించేందుకు వీలుగా మార్చి, ఏప్రిల్ నెలలోనే నీటిని ఆపివేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా ఏర్పడిన చిప్పలపల్లి గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ అంజిరెడ్డి తో మాట్లాడుతూ మహిళా సంఘ భవనంతో పాటు, గ్రామపంచాయతీ భవనాన్ని ఉపయోగించుకుంటున్నారా? లేదా అని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇరిగేషన్ డిఈ సునీత, ఏఈ శరత్ చంద్ర, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అక్కనపల్లి సర్పంచు రాజు, ఆర్ఐ సైదులు, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, చిప్పలపల్లి సర్పంచ్ అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# డిజిటల్ అరెస్ట్‌లు, సైబర్ మోసాలతో జాగ్రత్త

## -- నాగార్జున కళాశాలలో ఆర్బీఐ ప్రత్యేక అవగాహన సదస్సు

అక్షరకలం నల్లగొండ



విద్యార్థులకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (అర్ బి ఐ ), నల్గొండ జిల్లా లీడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా అధికారుల విద్యార్థులకు ఏటీఎం కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ తదితర డిజిటల్ ఆర్థిక సేవల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. డిజిటల్ చెల్లింపులు చేసే సమయంలో పాటించాల్సిన సురక్షిత పద్ధతులను వివరిస్తూ, బ్యాంకు ఖాతా వివరాలు, పిన్, ఓటీపీ వంటి వ్యక్తిగత ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని, వాటిని అత్యంత గోప్యంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు.

### సైబర్ మోసాల పట్ల హెచ్చరిక..

ప్రస్తుతం సమాజంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా భయాందోళనకు గురిచేసే 'డిజిటల్ అరెస్ట్' మోసాలు, నకిలీ లింకుల ద్వారా జరిగే 'ఫిషింగ్' దాడులు, మరియు ఆశ చూపి ముంచే 'అధిక రాబడుల నకిలీ పెట్టుబడి పథకాల' పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

### పథకంపై ప్రత్యేక అవగాహన..

చిన్న పెట్టుబడిదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండే 'ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్' పథకం గురించి ఈ సమావేశంలో ప్రత్యేకంగా వివరించారు. ఈ పథకం ద్వారా సామాన్య వ్యక్తులు కూడా రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉచితంగా 'రిటైల్ డైరెక్ట్ గిల్ట్ ఖాతా' తెరిచి, నేరుగా ప్రభుత్వ సెక్యూరిటీలలో సురక్షితంగా పెట్టుబడులు పెట్టవచ్చని వెల్లడించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్బీఐ అధికారులు రాజ్‌కుమార్ డాడ్గే, పిండి గణేష్ సాగర్, ఎస్‌బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తూడి శ్రామిక్, నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, సి.ఎఫ్.ఎల్ ప్రతినిధులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆహారం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## -ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

అక్షర కలం, అందోలు ప్రతినిధి:

రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, ఆరోగ్యం, భద్రత కల్పించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు మాత్రమే కాకుండా ప్రత్యేక అధికారులు కూడా క్షేత్రస్థాయిలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, ఆహార పదార్థాల నిల్వ, వంటశాలల పరిశుభ్రత, పారిశుధ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితుల పర్యవేక్షణకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను క్రమం తప్పకుండా పరిశీలించి, విద్యా సంస్థల్లోని సౌకర్యాలు, లోపాలు, చేపట్టిన చర్యలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దసరా పండుగ నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫారాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మేధస్సుకు 'ఏఐ' తోడైతే మెరుగైన బోధన -- మాజీ ఎస్ఈసీ పార్థసారథి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నవీకరించిన జ్ఞానాన్ని అందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ (కృత్రిమ మేధస్సు) బాగా ఉపయోగపడుతుందని విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి అన్నారు.





మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఎంఈఓ లు, స్కూల్ అసిస్టెంట్లు ,ఎమ్మార్పీలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు ఉద్దేశించి" ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మెరుగైన బోధన" పై ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలానుగుణంగా సాంకేతికత పెరుగుతూ వస్తున్నదని, అదే సమయంలో బోధించే విధానంలో కూడా మార్పులు వస్తున్నాయని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత విద్యార్థులకు బోధించడంలో ఉపాధ్యాయుల పాత్ర పై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ చాలా శక్తివంతమైన ఆయుధమని, దీన్ని ఎంత బాగా సద్వినియోగం చేసుకుంటే అంత ఫలితం ఉంటుందని, ఇది ఒక రకంగా చెప్పాలంటే మంచి సహాయకుడిగా పనిచేస్తుందని, వృత్తిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ని ఎలా వాడుకోవాలో ఆలోచించాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం ప్రతి రంగంలో, ప్రతి ఒక్కరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఆధారపడుతున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు, పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని, నివేదికలను వేగంగా రూపొందించే అవకాశం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి పసివాడు మనసు తెలుసుకోవడం చాలా కష్టమని, కానీ ఉపాధ్యాయుడు పిల్లల మనసును బాగా అర్థం చేసుకుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల మేధస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోడైతే ఇంకా మంచి బోధనను అందించవచ్చన్నారు. సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉంటుందని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై అవగాహన లేకపోతే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినవారు ఎదుటి వ్యక్తులను మోసం చేసే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు లో విద్యార్థులకు నవీకరించిన జ్ఞానాన్ని అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారాల్సిన అవసరం ఉందని, ప్రతిరోజు బోధనతోపాటు, పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలతో పని భారం పెరుగుతున్నదని, ప్రత్యేకించి రిపోర్టు, ఎఫ్ఆర్ఎస్ ,అటెండెన్స్, మిడ్ డే మీల్స్, ఫిజిక్స్ వాలా తదితర రిపోర్టుల తయారీకి ఏఐని ఎలా వినియోగించుకోవాలో ఉపాధ్యాయులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చేయవచ్చని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ను వినియోగించుకొని ప్రతిరోజు కార్యక్రమాలను సులభంగా చేసుకోవచ్చో ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఎస్ సి ఈ ఆర్ టి రిసోర్స్ పర్సన్ లక్ష్మీనాదం, తదితరులు ఉన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా 131 జయంతి వేడుకలు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం, నవ సమాజ నిర్మాత ,మహాకవి, కవి కోకిల, నవయుగ కవచక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలు జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జాషువా జయంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు చేపూరి రమేష్ మాట్లాడుతూ జాషువా ఎన్నో అవమానాలు ఈసడింపులు ఎదుర్కొని సమాజ చైతన్యాన్ని కాంక్షించే కవిత్వం వెలువరించారన్నారు. గబ్బిలం అనే మహాకావ్యం ద్వారా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని , తన కవిత్వాన్ని చదవాలంటే ఆర్ద్ర హృదయం ఎంతో అవసరం అని ,ఆయన జీవితం వడగాడ్పు, ఆయన కవిత్వం వెన్నెల అని పేర్కొన్నారు . ఇంతటి మహనీయులైన గుర్రం జాషువా దళితుల పక్షాన మాత్రమే కాకుండా, స్త్రీల పట్ల సహానుభూతి ,ప్రకృతి చిత్రాన ,ఎంతో సునిశిత పరిశీలనతో సూక్ష్మాతి సూక్ష్మమైన కొత్త వస్తువులను తీసుకుని సాహిత్యం వెలువరించారని అన్నారు. దళితులకు రాజ్యాధికారంలో వాటా దక్కాలని స్వాతంత్రానికి పూర్వమే కవిత్వంలో రాశారని తెలిపారు. . ఈ కార్యక్రమానికి జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి కవి, రచయిత కోంద్రు బ్రహ్మం అధ్యక్షత వహించారు. అతిథులుగా ఎన్ తిరుమల్ , వు రిమల్ల సునంద, కన్నెగంటి వెంకటయ్య , దామోదర్ , తోట సుభాషిణి , తాళ్లూరి రాధా, గురు ప్రసాద్ , కిన్నెర వెంకటేశ్వర్లు, జాషువా సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, రమణ , షఫీ, డేవిడ్ , రాము, చైతన్య , ఉపేందర్, నామా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా జాషువా పద్యాలు , పాటలు సభికులను ఉర్రూతలూగించాయి.

## రేజింతల్ ఆలయంలో పటిష్ట బందోబస్తు: ఎస్పీ పరితోష్ పంకజ్

అంగారక సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో, రేజింతల్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సిద్ధి వినాయక ఆలయం వద్ద పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కల్పించాల్సిన రక్షణ, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్ల స్థితిగతులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎస్పీ, క్షేత్రస్థాయి అధికారులకు బందోబస్తు విధులకు సంబంధించి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పుణ్యదినం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన విధంగా క్యూలైన్ల నిర్వహణలో సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా వాహనాల పార్కింగ్ స్థలాలను క్రమబద్ధీకరించాలని, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించేలా ప్రత్యేక రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరిస్తూ, ప్రశాంతమైన వాతావరణంలో దర్శనం చేసుకుని సురక్షితంగా ఇళ్లకు చేరుకునేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్పీ వెంట జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, రూరల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతు, ఎస్సైలు సుజిత్, క్రాంతి పాటిల్ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుండె ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం: పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవన విధానంలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించిన 'వన్ మినిట్ హార్ట్ ఛాలెంజ్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. శారీరక శ్రమ లోపించడం, పెరిగిన మానసిక ఒత్తిడి మరియు ఆహారపు అలవాట్లలో మార్పుల కారణంగా నేటి సమాజంలో గుండె సంబంధిత సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యకరమైన గుండె కోసం నిత్యం క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య పోషకాహారాన్ని తీసుకోవడం మరియు కంటినిండా తగినంత నిద్ర పోవడం ఎంతో అవసరమని సూచించారు. రక్తపోటు (బీపీ), మధుమేహం, కొలెస్ట్రాల్ వంటి దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఆధునిక కాలంలో గుండె పనితీరుపై ప్రజల్లో విస్తృత అవగాహన, చైతన్యం పెంచేందుకు సరికొత్త ఆలోచనతో 'వన్ మినిట్ హార్ట్ ఛాలెంజ్' కార్యక్రమాన్ని చేపట్టిన యశోద ఆసుపత్రి యాజమాన్యాన్ని, వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా మార్చేశారు: అసదుద్దీన్ ఓవైసీ

దేశంలో ముస్లింలకు అర్థవంతమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో ఇప్పటివరకు దేశాన్ని పాలించిన ప్రధాన రాజకీయ పార్టీలన్నీ పూర్తిగా విఫలమయ్యాయని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ వరకు పాలకులంతా ముస్లింలను కేవలం ఓటర్లుగానే చూశారని, సమాన రాజకీయ భాగస్వాములుగా ఏనాడూ గుర్తించలేదని ఆయన విమర్శించారు. ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ముఖాముఖిలో మాట్లాడిన ఓవైసీ, భారత రాజకీయాల్లో మైనారిటీల ప్రాతినిధ్యంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ సహా దేశంలోని ఏ రాజకీయ పార్టీ కూడా ముస్లింలకు స్వతంత్ర రాజకీయ ప్రాతినిధ్యం దక్కాలని ఏమాత్రం కోరుకోవడం లేదని ఓవైసీ ఆరోపించారు. ముస్లిం సమాజాన్ని సమాన హక్కులు కలిగిన పౌరులుగా చూడకుండా, కేవలం ఎన్నికల వేళ ప్రయోజనం పొందే ఓటు బ్యాంకుగా మార్చేశారని మండిపడ్డారు. చివరకు తమను తాము లౌకికవాద (సెక్యులర్) పార్టీలుగా చెప్పుకునే రాజకీయ శక్తుల్లోనూ మైనారిటీలకు అసలైన రాజకీయ సాధికారత కల్పించాలనే మేధోపరమైన నిజాయితీ కొరవడిందని దుయ్యబట్టారు.

## మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఖరీఫ్ పత్తి కొనుగోళ్లలో పగడ్బందీ చర్యలు..-అదనపు కలెక్టర్ సంగీత

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

జిల్లాలో వానాకాలం 2026-27 సీజన్‌లో పత్తి కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంగారెడ్డి అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) సంగీత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి కనీస మద్దతు ధర కొనుగోళ్లపై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సంగీత మాట్లాడారు.

రాష్ట్రంలో పత్తి సేకరణ ప్రారంభమైన వెంటనే అన్ని అధీకృత జిన్నింగ్ మిల్లులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులు తమకు సమీపంలోని మిల్లులకు పత్తిని తరలించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 3,57,246 ఎకరాల్లో పత్తి సాగు కాగా, సుమారు 3,16,520 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా



వేసిందన్నారు. 2026-27 సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,667గా నిర్ణయించబడిందని తెలిపారు. రైతుల నుంచి ఎంఎస్పీతో పత్తి సేకరణలో సీసీఐ కీలకంగా వ్యవహరించనుందని తెలిపారు. ప్రతిపాదిత కొనుగోలు కేంద్రాలకు కొనుగోలు అధికారులను కేటాయించి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అన్ని జిన్నింగ్ మిల్లుల్లో అవసరమైన సాఫ్ట్‌వేర్‌తో పాటు వెబ్ కెమెరాలు, వేలిముద్ర స్కానర్లు, సక్రమమైన ఇంటర్నెట్ సౌకర్యం, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల్లోని వేబ్రిడ్జ్‌లను లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా ధ్రువీకరించి, తూకం ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని సూచించారు. నిబంధనల ప్రకారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు. తూనిక యంత్రాల్లో ఎలాంటి తేడాలు లేకుండా లీగల్ మెట్రాలజీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రైతు దిగుబడి 40 క్వింటాళ్లలోపు ఉంటే ఏఈఓ, 40 క్వింటాళ్లకు మించి ఉంటే ఏఓ ధ్రువీకరణ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అంతర్‌జిల్లా మ్యాపింగ్‌కు సంబంధించిన ప్రతిపాదనలు ఉంటే సెప్టెంబర్ 30లోగా ఖరారు చేసి సీసీఐకి పంపాలని ఆదేశించారు. దీనివల్ల రైతుల రవాణా భారం తగ్గడంతో పాటు స్లాట్‌ల లభ్యత కూడా పెరుగుతుందని తెలిపారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో సదాశివపేట, రాయికోడ్, నారాయణఖేడ్, జోగిపేట, వట్‌పల్లి, జహీరాబాద్‌లలో ఆరు కాటన్ ఏఎంసీలు ఉన్నాయని, గత సీజన్‌లో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా, ఈ సీజన్‌లో 23 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించినట్లు వివరించారు. పత్తి కొనుగోళ్లకు ముందే కాపాస్ కిసాన్ యాప్‌లో రైతుల నమోదు, స్లాట్ బుకింగ్, పత్తి నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, పత్తిని వదులుగా తీసుకురావడం తదితర అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, ఉత్పత్తి వివరాలతో పాటు రైతుల డేటాను సెప్టెంబర్ 30లోగా ఎన్ఐసీ ద్వారా కాపాస్ కిసాన్ యాప్‌కు బదిలీ చేయాలని సూచించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా కాపాస్ కిసాన్ యాప్‌లో నమోదు, స్లాట్ బుకింగ్, కొనుగోలు కేంద్రాల వివరాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. కౌలు రైతుల వివరాలను ఏఈఓలు, ఏఓలు క్రాప్ బుకింగ్ సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సంగీత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి కార్యాలయం ముట్టడి యత్నం అడ్డుకున్న పోలీసులు...

**ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, కాగితాలపై కేటాయింపులు కాదు -- క్షేత్రస్థాయిలో నిధులు కనిపించాలి**

**-ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్**

జగిత్యాల, సెప్టెంబర్ 29 ( అక్షర కలం ) ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేసి, అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ సూచన మేరకు, జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్సీ కార్పొరేషన్ ఈ డి కార్యాలయం ముట్టడి యత్నం అడ్డుకున్న పోలీసులు... కలెక్టరేట్ ఎదుట కొంతసేపు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాచకొండ యాదగిరి బాబు,



నారపాక అశోక్ మాట్లాడుతూ, ఎస్సీల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అర్హులైన ఎస్సీ ప్రజలకు ఆ నిధులు ఎందుకు చేరడం లేదని ప్రశ్నించారు. బడ్జెట్‌లో కేటాయింపులు ప్రకటించడం మాత్రమే కాకుండా, ఆ నిధులను సమయానికి విడుదల చేసి లబ్ధిదారులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఎస్సీలకు సంబంధించిన నిధుల విడుదల, సంక్షేమ పథకాల అమలుపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని యాదగిరి బాబు, నారపాక అశోక్ డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం ఎదురుచూస్తున్న అనేక మంది ఎస్సీ యువత, నిరుద్యోగులు, పేద కుటుంబాలకు న్యాయం జరగాలంటే పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. "ఎస్సీల పేరుతో బడ్జెట్‌లో నిధులు కేటాయించి, వాటిని విడుదల చేయకుండా కాలయాపన చేస్తే ఎస్సీ సమాజం చూస్తూ ఊరుకోదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఎస్సీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. కాగితాలపై కేటాయింపులు కాకుండా క్షేత్రస్థాయిలో నిధులు కనిపించాలి" అని యాదగిరి బాబు, నారపాక అశోక్ అన్నారు.

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేసి, అర్హులైన ప్రతి ఎస్సీ లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ప్రయోజనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీల హక్కులు, ఆర్థిక సాధికారత, సంక్షేమ నిధుల సాధన కోసం బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని యాదగిరి బాబు, నారపాక అశోక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పదాధికారుల పిల్లి శ్రీనివాస్, చంద్ర శేఖర్, పుప్పాల శ్రీనివాస్, గుంటుక సదాశివ్, మర్రిపెల్లి సత్యం, దివాకర్, కస్తూరి సత్యం, అధ్యక్షులు కాశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, దురిశెట్టి మమత, పూదరి పవన్, సింగం పద్మ, కవిత, బన్న సంజీవ్, యుగేందర్, సట్టా రవిరాజు, కొత్తూరి అంజి, కాశెట్టి రాజు, బొల్లం అజయ్, కంటే భూమేష్, రజినీకాంత్, విజయ్, తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## అక్టోబర్ 1 నుండి ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

సంగారెడ్డి శివారులోని ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు అక్టోబర్ 1, 2 వ తేదీల్లో భక్తిభావంతో నిర్వహిస్తున్నట్లు ఇర్ఫాని



దర్గా పీఠాధి ఉమర్ బీన్ అహ్మద్ తెలిపారు. అక్టోబర్ 1 వ తేదీన గంధం ఊరేగింపు, అఖిల భారత కవి సమ్మేళనంలో ప్రపంచ ప్రఖ్యాత కవులు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. 2 వ తేదీన దీపారాధన, ఖవ్వాలి తోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలు, ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.



## సింగారం గ్రామంలో వరి పొలాల సందర్శన ;



**నారాయణపేట, సెప్టెంబర్,29, అక్షర కలం;**

సింగారం గ్రామంలోని వరి పొలాలను టీఆర్‌వీకే ( టి ఆర్ వి కె), నారాయణపేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ సందర్శించి, పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వరి ఆకులపై మచ్చల తెగులు లక్షణాలు గుర్తించిన ఆయన, పంట త్వరగా కోలుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు, పంట సంరక్షణ విధానాలను రైతులకు వివరించారు. వరి పంటలో ఎరువుల వాడకం, సరైన మోతాదు, సరైన సమయంలో వేయడం వల్ల కలిగే లాభాలను ఆయన రైతులకు తెలియజేశారు. పంట ఎంత ఎదిగిందో దాన్ని బట్టి పోషకాలను సమయానికి అందించాలని సూచించారు. ఈ పొలాల సందర్శనలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రైవేటు పాఠశాలల సహకారం;

**- దుస్తులు అందజేత, శుభాకాంక్షలు :**

**నారాయణపేట, సెప్టెంబర్,29, అక్షర కలం:**






మరికల్ :జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 విభాగాల్లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో పాల్గొంటున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులకు స్థానిక ప్రైవేటు స్కూల్స్, నోబుల్ హై స్కూల్, భారతి హై స్కూల్, మరికల్, యాజమాన్యం క్రీడా దుస్తులు అందజేసి సహకారం అందించింది. కార్యక్రమంలో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన యాజమాన్య ప్రతినిధులు, అనిల్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, క్రమశిక్షణ, జట్టు భావనతో ఆడుతూ ఉత్తమ ప్రతిభ చూపాలని సూచించారు. పోటీల్లో విజయం సాధించి జిల్లాకు, పాఠశాలకు గౌరవం తేవాలని కొనియాడారు. ఎస్జీఎఫ్ క్రీడలు అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో నిర్వహిస్తూ, మండలం నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల నివారణ సాధ్యం

**జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్...**



**రాయికల్ సెప్టెంబర్ 29(అక్షర కలం):**

ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో మంగళవారం హెచ్ఐవి, టీబీ, పలు రక్త పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల గుర్తింపు, చికిత్స చేయడానికి వీలవుతుందని అన్నారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, ఎక్స్ రే, బిపి, డయాబెటిస్ పరీక్షలను చేయించుకోవాలని సూచించారు.. అనంతరం గ్రామంలో మొబైల్ ఎక్స్ రే ద్వారా 72 మందికి పరీక్షలు చేశారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కస్తూరి సతీష్, ఎం ఎల్ హెచ్ పి సుప్రియ సర్పంచ్ గౌతమి, ఉప సర్పంచ్ వినయ్, సీ హెచ్ వో సత్యవేద సూపర్ వైజర్స్ శ్రీనివాస్, ఉమారాణి ఐసీటీసీ కౌన్సిలర్ మహిపాల్ ఎక్స్ రే టెక్నీషియన్ వికాస్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట, సెప్టెంబర్,29, అక్షర కలం:**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పరిపాలనా కార్యకలాపాలు, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫైళ్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి, సిబ్బంది సమయపాలనతో విధులకు హాజరవుతున్న తీరును పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో వివిధ అంశాలకు సంబంధించి నిర్వహిస్తున్న ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రాయికల్ మండలంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

### ...విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**రాయికల్ సెప్టెంబర్ 29(అక్షర కలం):**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్, ఒడ్డె లింగాపూర్ గ్రామాల్లోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పాఠశాలల నిర్వహణ, ఆహారం, పారిశుద్ధ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను సంబంధిత



అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వంటశాలల పరిస్థితులను పరిశీలించి, అవసరమైన చోట ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుతున్నాయా, మౌలిక వసతుల్లో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన దుప్పట్లు, ఇతర వసతులను ముందుగానే సమకూర్చాలని తెలిపారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవనాల్లో అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం ఉప్పుమడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను వేగవంతం చేసి నెలలోపు భవన నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పి. నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో నాగార్జున, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈ డి కార్యాలయం ముట్టడి యత్నం అడ్డుకున్న పోలీసులు...

**"ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, కాగితాలపై కేటాయింపులు కాదు -- క్షేత్రస్థాయిలో నిధులు కనిపించాలి"**

**-ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్**

**జగిత్యాల, సెప్టెంబర్ 29 ( అక్షర కలం )**

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేసి, అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ సూచన మేరకు, జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్సీ కార్పొరేషన్ ఈ డి కార్యాలయం ముట్టడి యత్నం అడ్డుకున్న పోలీసులు... కలెక్టరేట్ ఎదుట కొంతసేపు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాచకొండ యాదగిరి బాబు, నారపాక అశోక్ మాట్లాడుతూ, ఎస్సీల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం



ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అర్హులైన ఎస్సీ ప్రజలకు ఆ నిధులు ఎందుకు చేరడం లేదని ప్రశ్నించారు. బడ్జెట్‌లో కేటాయింపులు ప్రకటించడం మాత్రమే కాకుండా, ఆ నిధులను సమయానికి విడుదల చేసి లబ్ధిదారులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఎస్సీలకు సంబంధించిన నిధుల విడుదల, సంక్షేమ పథకాల అమలుపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని యాదగిరి బాబు, నారపాక అశోక్ డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం ఎదురుచూస్తున్న అనేక మంది ఎస్సీ యువత, నిరుద్యోగులు, పేద కుటుంబాలకు న్యాయం జరగాలంటే పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. "ఎస్సీల పేరుతో బడ్జెట్‌లో నిధులు కేటాయించి, వాటిని విడుదల చేయకుండా కాలయాపన చేస్తే ఎస్సీ సమాజం చూస్తూ ఊరుకోదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఎస్సీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. కాగితాలపై కేటాయింపులు కాకుండా క్షేత్రస్థాయిలో నిధులు కనిపించాలి" అని యాదగిరి బాబు, నారపాక అశోక్ అన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేసి, అర్హులైన ప్రతి ఎస్సీ లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ప్రయోజనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీల హక్కులు, ఆర్థిక సాధికారత, సంక్షేమ నిధుల సాధన కోసం బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని యాదగిరి బాబు, నారపాక అశోక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పదాధికారుల పిల్లి శ్రీనివాస్, చంద్ర శేఖర్, పుప్పాల శ్రీనివాస్, గుంటుక సదాశివ్, మర్రిపెల్లి సత్యం, దివాకర్, కస్తూరి సత్యం, అధ్యక్షులు కాశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, దురిశెట్టి మమత, పూదరి పవన్, సింగం పద్మ, కవిత, బన్న సంజీవ్, యుగేందర్, సట్టా రవిరాజు, కొత్తూరి అంజి, కాశెట్టి రాజు, బొల్లం అజయ్, కంటే భూమేష్, రజినీకాంత్, విజయ్, తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాల్లో బీజేపీ నాయకుల క్షేత్రస్థాయి పరిశీలన

**పోషకాహారం పంపిణీపై పర్యవేక్షణ..**

**అంగన్వాడీ సిబ్బందికి సన్మానం**

**గండీడ్, సెప్టెంబరు 29, అక్షర కలం :**

గండీడ్ మండలంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారంపై భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కె. విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను స్థానిక నాయకులు, బూత్ అధ్యక్షులు సందర్శించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ ద్వారా



అందుతున్న పౌష్టికాహారం లబ్ధిదారులకు సక్రమంగా చేరుతుందా? చిన్నారులకు నాణ్యమైన భోజనం అందుతున్న తీరును నాయకులు పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలపై అంగన్వాడీ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

గ్రామాల వారీగా పరిశీలన

కొండారెడ్డిపల్లి -- బూత్ నంబరు 80:
స్థానిక నాయకులు, కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్రంలో కొనసాగుతున్న సేవలను పరిశీలించారు.

ఆశిరెడ్డిపల్లి -- బూత్ నంబర్లు 78, 79:
రెండు అంగన్వాడీ కేంద్రాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించి లబ్ధిదారులకు అందుతున్న సేవలు, పౌష్టికాహారం పంపిణీపై సమీక్ష నిర్వహించారు.

రుసుంపల్లి: రుసుంపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన నాయకులు అక్కడ సేవలందిస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయురాలు నిర్మల, ఆయా ఈశ్వరమ్మలను ఘనంగా సన్మానించారు. చిన్నారుల సంరక్షణ, పోషకాహారం అందించడంలో సేవలందిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కె. రాజు, మండల ఉపాధ్యక్షుడు భద్రేశ్వర్, మాజీ ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్, బూత్ అధ్యక్షులు శివకుమార్, మైపాల్, కృష్ణయ్య, స్థానిక బీజేపీ నాయకులు ఉప్పరి శ్రీకాంత్, చెవుల నర్సింలు, రామకృష్ణ, పి. రామకృష్ణ, గణేష్ గౌడ్, శ్రీహరి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ప్రక్రియకు సంసిద్ధం.....

**- జిల్లాలో 518 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు....**

**- గ్రేడ్ ఏ ధాన్యానికి - 2461కామన్ రకానికి- 2441....**

**- 7 రకాల సన్న వెరైటీ విత్తనాలకు 500 రూపాయల బోనస్....**

**- మిల్లర్ల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సవ్యంగా నిర్వహణ....**

**- కేంద్రాల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్, సెప్టెంబర్ 29(అక్షరకలం)**

ఖరీఫ్ (వానాకాలం) సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కాన్ఫరెన్స్ హాల్లో వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డీఆర్‌డీఓ, రవాణా, పోలీస్ శాఖల అధికారులతో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలను సంసిద్ధంగా తయారు చేసినట్లు చెప్పారు. 2026-27 సంవత్సరానికి గాను జిల్లాలో 03 లక్షల 20వేల హెక్టార్లలో రైతులు వరి సాగు చేసినట్లు అంచనా వేసినట్లు వివరించారు. దొడ్డు రకం -413, సన్న రకం-105 కేంద్రాలు మొత్తం 518 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రేడ్ ఏ ధాన్యానికి-2461, సాధారణ రకం-2441 ధర నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐకేపీ (ఐకేపీ ),174, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం-300 , సహకార మార్కెటింగ్ సొసైటీ -12 ,(ఫ్ పి ఓ ) ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్- రైతు ఉత్పత్తిదారుల సంస్థ). ఆధ్వర్యంలో -32 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారురాష్ట్రంలో ప్రోత్సాహం కోసం ఏడు ప్రాధాన్య వరి రకాలను గుర్తించామన్నారు. ధీూ 5204, ఆర్ఎన్ఆర్ 15048,ఎమ్ సోనా,జై శ్రీరామ్ , కెఎన్ఎం 1638, ఔ+ూ 44, కెఎన్ఎం 7715. వివిధ రకాల సన్న రకం వద్ద బోనస్ లపొందుపరిచినట్లు తెలిపారు టార్పాలిన్లు-14353, ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్స్-06, తేమ కొలిచే యంత్రాలు-655, అందుబాటులో ఉంచామన్నారు, గన్ని బ్యాగ్స్ -51 లక్షల 75000 ఉన్నాయన్నారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు ప్రభుత్వాదేశాల మేరకు తీసుకునే విధంగా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అదనంగా ఉన్న ప్యాడిని ఇంటర్మీడియట్ గోడౌన్లో స్టోరేజ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్నారు. ధాన్యం రవాణా చేసే లారీలకు నిబంధనల ప్రకారం ఖచ్చితంగా జీపీఎస్ (లేదా) వాహన స్థాన నిర్ధారణ వ్యవస్థను అమర్చాలని, తద్వారా ధాన్యం మళ్లింపును అరికట్టవచ్చని అన్నారు. అలాగే వరికోత మిషన్లను ముందస్తుగా పరిశీలించి, వాటి ఫిట్‌నెస్, భద్రతను సరిచూడాలని రవాణా శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎండ, వర్షాల నుంచి రక్షణ కల్పించేందుకు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమ కొలిచే యంత్రాలు, తగినన్ని గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ట్రక్కుల్లో లోడింగ్, అన్‌లోడింగ్ చేయడంలో సరిపడా హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముందస్తుగా క్షేత్రస్థాయిలో గోదాములను పరిశీలించాలని, వాటి సామర్థ్యాన్ని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మహిళా సంఘాల సభ్యులతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి, వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణ సాఫీగా సాగేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను విజయవంతంగా చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ,డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సహకార శాఖ అధికారి పద్మ, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్ ,రవాణా శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955